
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక








సంపుటి : 1  సంచిక : 310  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 26 సెప్టెంబర్ 2024  పేజీలు 8  : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 310 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Thursday 26 September 2024 PAGES : 8 PRICE : 5/-


## మిస్టర్ ఫర్‌ఫెక్ట్ మినిష్టర్

# పవన్‌కళ్యాణ్



- కూటమి 100 రోజుల పాలనలో డిప్యూటీ సీఎం మార్క్
- 'స్వర్ణ గ్రామ పంచాయతీ'ల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- గ్రామీణాభివృద్ధి మంత్రిగా 'పవన్' ఆలోచనతో వరల్డ్ రికార్డు సొంతం
- ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన నీటి పంపిణీ, ఊరూరా రోడ్ల అభివృద్ధి పనులు
- 'పవన్' సలహాతో రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు ప్రభుత్వం దృష్టి
- ఇది మంచి ప్రభుత్వం అనేందుకు కనిపిస్తోన్న సాక్ష్యాలెన్నో ..
- బాబు, పవన్‌ల జంటగా 'సంక్షేమాంధ్ర' సాధ్యమంటోన్న విశ్లేషకులు



(షణ్ముఖ వెలుగు బ్యూరో అమరావతి, సెప్టెంబర్ 25)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైంది. రాజకీయ దిగ్గజం, అనుభవజ్ఞులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, సంచలనాత్మక రాజకీయ వేత్తగా అనతికాలంలోనే పేరొందిన కొణిదెల పవన్‌కళ్యాన్ ఉప ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం సుభిక్షమైన పాలన కొనసాగుతోంది. ఈ వంద రోజుల్లో పాలనాపరంగా వారిద్దరూ కలిసి వెయ్యి అడుగులు ముందుకేశారు. ముఖ్యంగా కేబినెట్ మంత్రుల్లో అందరి కంటే డిప్యూటీ సీఎం, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, అటవీశాఖ మంత్రిగా పవన్‌కళ్యాణ్ ప్రభుత్వ పాలనలో నిర్ణయాత్మక శక్తిగా దూసుకుపోతోన్నారు. తనకు కేటాయించిన శాఖలకు సంబంధించి మాటల్లో కంటే చేతల్లోనే పనితీరును కనబరుస్తూ .. క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన ఎన్నో అభివృద్ధి మార్పులు చేయగలిగారు.

**స్వర్ణ గ్రామ పంచాయతీ ఆలోచనతో వరల్డ్ రికార్డ్:**

గ్రామాలు స్వయం సమృద్ధి సాధించి 'స్వర్ణ పంచాయతీ'లుగా అభివృద్ధి చెందేలా చేయడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యక్రమం పేరిట ఒకే రోజు గ్రామసభల నిర్వహణ అనేది డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మదిలో పుట్టిన మంచి ఆలోచన. స్థానిక సంస్థలకు గతంలో రూ.990 కోట్ల నిధులను ఆర్థిక సంఘం ఇవ్వలేదు. వాటిని కూటమి ప్రభుత్వం వచ్చాక మంజూరు చేసింది. మరో రూ.1100 కోట్లు కేంద్రం నుండి మ్యాచింగ్ గ్రాంట్‌గా వచ్చాయి. మరో రూ.2 వేల కోట్లను కేంద్రం అందిస్తుంది. ఉపాధి హామీ పనిదినాలను ఆమోదించేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో - మిగతా3లో



## రాష్ట్రం అభివృద్ధికి
# రూట్ మ్యాప్

- దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఏపీ అభివృద్ధికి రూట్ మ్యాప్
- చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- దేశంలో ఐదో అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపు
- రాష్టంలో కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది

విశాఖ

2047 నాటికి దేశంలో నెం.1 రాష్టంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హెూటల్‌లో నిర్వహించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌కు - మిగతా3లో

# బోట్ల ఘటన..
# కచ్చితంగా వైసీపీ కుట్రే

- కనీస బాధ్యత లేకుండా ఆంబోతుల మాదిరి వ్యవహరించారు
- ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్"
- నేను బట్ నొక్కి ఫూల్స్‌ని చేయను: చంద్రబాబు
- ఇంత విపత్తు చూడలేదు
- శాపాలుగా మారిన గత పాలకుల పాపాలు
- జీరో కరప్షన్, జీరో మ్యానిపులేషన్.. మా విధానం
- విజయవాడ 38వ వార్డులో వరద సాయంపై గొడవ చేశారని వెల్లడించిన సీఎం
- బ్లూ మీడియాకు చెందిన వ్యక్తులు తప్పుడు రాతలు రాశారంటూ మండిపడ్డ చంద్రబాబు
- తనపై నమ్మకంతో దాతలు రూ. 400 కోట్లు విరాళం ఇచ్చారని వెల్లడి



అమరావతి

ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్ల ఘటనలో ఖచ్చితంగా వైసీపీ కుట్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. బోట్లతో ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించారని మండిపడ్డారు. విజయవాడ కలెక్టరేట్‌లో వరద బాధితులకు నష్టప రిహారాన్ని సీఎం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... కనీస బాధ్యత లేకుండా ఆంబోతుల మాదిరి వ్యవహరించారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపు రంలో రథం కాల్చేశారన్నారు. బోట్ల విషయంలో కుట్ర పన్నిన వారిని అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. "నేను అసమర్థుణ్ని కాను.. ఎవరు ఏం తప్పు చేసినా తెలిసేలా వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం. ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్" అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వరద బాధితులకు సాయం అందించిన విషయంలో కొంతమంది బ్లూ మీడియాకు చెందిన వ్యక్తులు తప్పుడు రాతలు రాశారంటూ ఏపీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. విజయవాడలో ఏర్పాటు - మిగతా3లో



## ఫిర్ ఏక్ బార్
## బీజేపీ సర్కార్

- జనం నాడి ఇదేనన్న మోదీ
- కాంగ్రెస్ ప్రజాదరణ కోల్పోతోంది
- బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది
- కాంగ్రెస్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ అవినీతి, ఆశ్రిత పక్షపాతం తప్పనిసరి
- దేశంలో అవినీతికి జన్మ స్థానమైనది కాంగ్రెస్ పార్టీ

# మిస్టర్ ఫర్‌ఫెక్ట్ మినిస్టర్‌గా 'పవన్‌కళ్యాణ్'





-మొదటిపేజీ తరువాయి

గ్రామసభలు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23వ తేదీన 13, 326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు పెట్టారు. ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణంలో సర్పంచుల అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో లక్షలాది గ్రామీణులు, రైతులు, కూలీలు, అధికారులు, కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వానపల్లి గ్రామంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైసూరవారిపల్లెలో నిర్వహించిన గ్రామ సభలకు హాజరయ్యారు. ఈ సభల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో సాగించే అభివృద్ధి పనుల మీద, వివిధ ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని గ్రామాలు ఎలా అభివృద్ధి బాటలో సాగాలన్న దానిపై విస్తృతంగా చర్చలు జరిపారు. గ్రామ సభల్లో ఒకేరోజున రూ. 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను ఆమోదిస్తూ తీర్మానాలు చేశారు. ఈ పనుల కారణంగా 9 కోట్ల మందికి ఉపాధి లభించేలా, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి ఫలాలు అందేలా గ్రామ సభల్లో నిర్ణయాలు జరిగాయి. గ్రామాల్లో సీసీ రోడ్ల అభివృద్ధి, డ్రైన్లు, పశువుల పాకలు, చెరువుల పూడికతీత, హార్టీకల్చర్ పనులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు, మైనర్ ఇరిగేషన్‌ల ట్యాంకులు తదితర పనులు చేసుకునేందుకు గ్రామస్తులంతా ఆమోదం పలికారు.

**అతిపెద్ద గ్రామ పాలనగా రికార్డు ఇదిః**

డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రం అంతా ఒకేరోజు జరిగిన ఈ గ్రామ సభల నిర్వహణ కార్యక్రమం భారతదేశంలోనే జరిగిన అతిపెద్ద గ్రామ పాలనా కార్యక్రమంగా ప్రపంచ రికార్డులకెక్కింది. ఇదే స్ఫూర్తిని, గ్రామాల భవిష్యత్తు కీర్తిని కొండంత ఆశయ దీప్తితో ముందుకు తీసుకెళ్లి గ్రామ స్వపరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పలు సందర్భాల్లో చెప్పారు.

**ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరుః**

నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ధృడమైన సంకల్పంతో వికసిత్ భారత్%-%2047తో ముందుకు వెళ్తున్న క్రమంలో.. వారి ఆశయాలకు తగ్గట్టు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆలోచనా విధానాన్ని పరిపాలనలో చూపిస్తోన్నారు. ముఖ్యంగా గ్రామీణ యువతను దృష్టిలో ఉంచుకుని వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఉద్యోగాలు, ఇతర మార్పుల కోసం అహరహం తపిస్తున్నారు. జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్రం 50 శాతం నిధులిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రమిచ్చే డబ్బులు సరిగా ఖర్చు చేయకుండా పథకాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేసింది. దీనిపై మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత నీళ్లు అందించేందుకు పవన్ కళ్యాణ్ ప్రణాళిక చేశారు. ఆ దిశగా తన శాఖలకు సంబంధించిన సమీక్షల్లో అధికారులకు దిశానిర్దేశం చేస్తోన్నారు.

**'పవన్' సలహాతో గ్రామాల్లో నైపుణ్య గణనః**

రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్)కు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. యువత ఉపాధికి సంబంధించిన ప్రక్రియలో నైపుణ్య గణన చేస్తే బావుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో దేశంలోనే మొదటిసారిగా నైపుణ్య గణన చేపట్టబోతున్నా మని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటి వర కు నైపుణ్యాల గణన అంటే కేవలం చదువులు పూర్తిచేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకునేవారు. కానీ, ఇప్పుడు దీనికి భిన్నంగా రాష్ట్రంలోని 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న అందరి నైపుణ్యాలను లెక్కించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 కోట్ల మంది నైపుణ్యాలు, వారి నైపుణ్యాల మెరుగుదలకు ఆసక్తులను తెలుసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

**రాష్ట్రానికి మంచి చేసిన 'వైసీపీ విముక్త రాష్ట్ర నినాదం'ః**

వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. అప్పట్లో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. పరామర్శకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాకుండా బుక్ చేసుకున్న విమానాన్ని రద్దు చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే నందిగామలో అడ్డుకోవడంతో, పవన్ రోడ్డుపై పడుకుని ధర్నాకు దిగాల్సిన పరిస్థితి వచ్చింది. సాధారణంగా షూటింగ్‌లో చేయాల్సినవి ఆయన నిజ జీవితంలో చేసి పోరాటయోధునిగా పవన్ నిలిచారు. అప్పుడే ఈ రాష్ట్రాన్ని వైసీపీ విముక్త రాష్ట్రంగా మార్చాలని నినాదం అందుకుని ప్రజల్లో ఆయన చైతన్యాన్ని రగిల్చారు. ఫలితంగా, నేడు ఆంధ్ర ప్రజలు మంచి రోజులను చూస్తోన్నారు.

**రాజమండ్రి జైలు వైపు వేసిన 'పవన్' ఒక్క అడుగే సంచలనంః**

రాజకీయాల్లోకి పవన్ కళ్యాణ్ ఒక ఆశయంతో వచ్చారు. 2014లో టీడీపీ, బీజేపీ పొత్తుపెట్టుకున్న సమయంలో ఓట్లు చీల్చకూడదని.. పోటీకి దూరంగావుండి అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. టీడీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు అంతా భయానక రాజ్యం నడుస్తోంది. టీడీపీ అధినాయకత్వం సైతం భిక్కమొహమేసి దిక్కులు చూస్తోన్న కాలంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ ధైర్యంగా ఒకే ఒక్క అడుగేశారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును కలిసిన అనంతరం రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని ఆనాడు వారిద్దరూ నిర్ణయించుకున్నారు. సీట్లు సర్దుబాటుతో పాటు ఇతర అంశాల్లోనూ ఎక్కడా సమస్య రాకుండా చూసుకున్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోవుంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆలోచించారు. పవన్ తెగువ నిర్ణయాలతో మొత్తానికి కూటమి సక్సెస్ అయ్యింది. మోదీ 3వసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకుంది.

**ఆలోచనల్లో భిన్నత్వం.. రాష్ట్రాభివృద్ధికి ఏకత్వంః**

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో అవకతవకలకు పాల్పడింది. ఖర్చుపెట్టిన డబ్బుకు లెక్కలు చూపలేదు. కేంద్రమిచ్చిన నిధులను మళ్లించుకున్నారు. ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నుదన్నుగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారు మెచ్చుకునేలా ప్రజాప్రతినిధుల నడవడిక ఉండాలని పవన్‌కళ్యాణ్ పలు సభల్లో పదేపదే ప్రస్తావిస్తూ ఉంటారు. గత పాలకులు విచ్చలవిడిగా రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. లక్ష కోట్ల బిల్లులు పెండింగులో పెట్టారు. ఇలాంటి కష్టసమయంలో అధికారంలోకి వచ్చామని.. కష్టనష్టాలను అన్నింటినీ అధిగమించి కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నదే పవన్‌కళ్యాణ్ తాపత్రయం. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించాలన్నదే ఆయన ధ్యేయం. ఏదేమైనప్పటికీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల సూపర్ కాంబినేషన్ కేవలం వందరోజుల్లోనే సూపర్ హిట్ అయ్యిందని.. వారి జంటతోనే రాష్ట్రం సంక్షేమాంధ్రగా కళకళలాడుతోందని రాజకీయ, సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు.

# బోట్ల ఘటన.. కచ్చితంగా వైసీపీ కుట్రే

-మొదటిపేజీ తరువాయి

చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.. విజయవాడ వరదల్లో 28వ వార్డులో సాయం అందించడంపై గొడవను ప్రస్తావించారు. వాస్తవానికి ఆ వార్డులోకి వరద నీళ్లు రాలేదని చెప్పారు. అయినప్పటికీ వారు కూడా కష్టాలను ఎదుర్కొన్నారనే మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యం ప్యాకెట్లను అక్కడి ప్రజలకూ అందించామని చెప్పారు. దీనిపై మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేశారని చెప్పారు. ప్రజలను ఎలా ఎడ్యుకేట్ చేయాలో తమకు తెలుసని చెప్పారు. వరద సాయం విషయంలో చాలామంది తనపై నమ్మకంతో విరాళం అందించారని తెలిపారు.

**నేను బట్ నొక్కి ఫూల్స్‌ని చేయను: చంద్రబాబు**

వరద నష్ట పరిహారం కోసం 13 వేల మంది అదనంగా దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కొత్తగా అప్లై చేసుకున్న వారిలో అర్హులకు సాయం అందిస్తామన్నారు. అనర్హులు ఉంటే ఎందుకివ్వలేకపోయామో చెబుతామన్నారు. "నేనిక్కడ బటన్ నొక్కడం లేదు.. బటన్ నొక్కి ఫూల్స్ చేయడం లేదు. నేరుగా బాధితుల ఖాతాలకే సాయం అందిస్తున్నాం. కుమ్మరిపాలెంలోని 38 వార్డులోకి నీరే రాలేదు.. ఇళ్లు మునగలేదు. కొందరు రెచ్చగొట్టి గొడవలు క్రియేట్ చేసే ప్రయత్నం చేశారు. వరద సాయంలో ఎవరైనా కరెప్షన్‌కు పాల్పడితే సహించను. ఎవరైనా డబ్బులు తీసుకుంటే తిరిగి ఇచ్చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో...**

ఎన్డీఆర్ఎఫ్ గైడ్ లైన్స్ మించిన స్థాయిలో ఆర్థిక సాయం అందించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా బాధితులకు సాయం అందిస్తున్నామని వెల్లడించారు. చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక సాయం అనేది కేంద్రం నిబంధనల్లో లేదని.. కానీ బాధితులను ఆదుకోవడానికి ముందుకొచ్చామన్నారు. పంట నష్టాన్ని కూడా భారీగా పెంచామని.. సేవల్లో టెక్నాలజీని వినియోగించుకున్నామని తెలిపారు. నారాయణ, నిమ్మల, అనిత ఫీల్డులో బాగా పని చేశారని కొనియాడారు. సీనియర్ ఆఫీసర్ సిసోడియా కూడా బాగా పని చేశారన్నారు. సేవల విషయంలో ఎవ్వరూ ఊహించని విధంగా చేశామన్నారు. గృహోపకరణాలు రిపేర్లు చేయించామని.. వాహనాలకు బీమా ఇప్పించామన్నారు.

తనపై నమ్మకంతో, తామిచ్చే డబ్బు నిజమైన బాధితులకు చేరుతుందనే విశ్వాసంతో పెద్ద సంఖ్యలో దాతలు ముందుకొచ్చి తోచిన సాయం అందించారని చెప్పారు. తనపై నమ్మకంతో 400 కోట్ల రూపాయల విరాళం అందించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి పూర్తి పారదర్శకంగా పనిచేస్తున్నామని వివరించారు. బాధితుల కోసం ఇచ్చిన విరాళం విషయంలో బాధ్యతతో వ్యవహరించకుంటే దాతల స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని అన్నారు. ఈ విషయంలో అక్రమాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోనని... వ్యక్తులైనా, సంస్థలైనా ఎవరైనా సరే అలాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు. ఎవరైనా ఇప్పటికే అలాంటి పనులేమైనా చేసి ఉంటే తప్పు సరిదిద్దుకోవాలని, ఆ డబ్బు తిరిగివ్వాలని ఈ సందర్భంగా చంద్రబాబు హెచ్చరించారు.

**పిల్లల కోసం నీళ్లు అడిగితే ఇవ్వలేని పరిస్థితి చూశా..**

'మూడు రోజులుగా మంచినీళ్లు లేవు.. పిల్లల కోసం మీరు నీళ్లు పంపించగలరా' అంటూ వరద బాధితులు అడిగితే ఓ సీఎంగా మంచినీళ్లు పంపించలేని పరిస్థితిని ఎదుర్కొన్నానంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికార యంత్రాంగంతో పాటు తాను కూడా స్వయంగా వెళ్లి వరద బాధితులను కలిశానని చెప్పారు. బాధితులు పెద్ద కోరికలు అడగలేదని, తాగడానికి అది కూడా పిల్లల కోసం మంచినీళ్లు అడిగారని గుర్తుచేసుకున్నారు. వెంటనే అధికారులను పంపించి లక్షలాది వాటర్ బాటిళ్లను సేకరించి పంచామని చెప్పారు. మొత్తంగా కోటికి పైగా వాటర్ బాటిళ్లను పంచామని చెప్పారు.

విజయవాడ వాసులు ఎదుర్కొన్న విపత్తును తన జీవితంలో ఇంతవరకూ చూడలేదని చంద్రబాబు చెప్పారు. ఓవైపు ఒకేచోట కుండపోతగా కురుస్తున్న వర్షం (క్లౌడ్ బరస్ట్), మరోవైపు బుడమేరుకు కనీవినీ ఎరుగని వరద వచ్చిందని చెప్పారు. బుడమేరు గండ్లను పూడ్చడానికి అధికార యంత్రాంగం పగలూరాత్రి కష్టపడిందన్నారు. రోజుల తరబడి వరదల్లోనే అధికారులు, మంత్రులతో పాటు తాను కూడా తిరిగానని చెప్పారు. బాధితులకు మనోధైర్యం ఇస్తూ ముందుకు సాగామన్నారు. రోజుల తరబడి తాను కలెక్టరేట్ లోనే ఉండి ఎప్పటికప్పుడు వరద సాయంపై పర్యవేక్షణ చేశానన్నారు. డ్రోన్లను, ఫైరింజన్లను, ప్రొక్లెయిన్లను ఉపయోగించి బాధితులను ఆదుకున్నామని చెప్పారు.

దాతలకు పాదాభివందనాలు..

వరద బాధితులకు అందజేసినవి..

14 కోట్ల వాటర్ బాటిళ్లు
37 లక్షల మిల్క్ బాటిళ్లు
47 లక్షల బిస్కెట్ ప్యాకెట్లు
5 లక్షల కోడి గుడ్లు
3.50 లక్షల క్యాండిల్స్
2.30 లక్షల మ్యాచ్ బాక్సులు
1.15 కోట్ల ఆహార ప్యాకెట్లు
5 వేల క్వింటాళ్ల కూరగాయలు

దాదాపుగా 75 వేల ఇళ్లను, 330 కిలోమీటర్ల మేర రోడ్లను ఫైర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది క్లీన్ చేశారు. 20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శానిటేషన్ డిపార్ట్ మెంట్ సిబ్బంది తొలగించారు.

**త్వరలోనే ఆపరేషన్ బుడమేరు**

"గ్యాస్ స్టౌలు కూడా బాగు చేయించాం. చిన్న వ్యాపారస్తులకు సాయం అందించాం. లోన్లు రీ-షెడ్యూల్ చేయించాం. కొత్త లోన్లు ఇప్పించాం. సర్టిఫికెట్లని ఉచితంగా ఇప్పిస్తున్నాం. విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఇప్పిస్తున్నాం" అని సీఎం వెల్లడించారు. లైసెన్సుల్లేని కిరాణా షాపులకు కూడా సాయం అందించామన్నారు. భూ యజమానుకు కాకుండా వ్యవసాయం చేసే కౌలు రైతులకే బాధితులకు పరిహారం ఇచ్చామన్నారు. అలాగే ఇంటి యజమానులు నష్టపోయి ఉంటే.. వారికి.. లేకుంటే అద్దెకున్న వాళ్లకి సాయం అందించామన్నారు. త్వరలో ఆపరేషన్ బుడమేరు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇంకా కేంద్రం సమావేశాలు పెట్టుకుని.. ఏపీకి చేయాల్సిన వరద సాయంపై చెబుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధికి రూట్ మ్యాప్



-మొదటిపేజీ తరువాయి

ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు, ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సదస్సుకు జాతీయస్థాయి ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాష్టంలో కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వ చర్యల కారణంగా అయిదేళ్లుగా స్పీడ్ బ్రేకర్లు పడ్డాయని, అన్నివిధాలా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగవంతంగా ముందుకు సాగుతోందన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి**

చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. అందులో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రంగంపై దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ అభివృద్ధిపై దృష్టి సారిస్తామని, రాబోయే ఐదేళ్లలో 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగా హైడ్రో, విండ్, సోలార్ విద్యుదుత్పత్తి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున అక్కడకు వస్తాయని ఆకాంక్షించారు. అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడప జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో క్యాపిటల్ రీజియన్, గోదావరి జిల్లాల్లో ఆక్వా ఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు గత అయిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గోదావరి జిల్లాల్లో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల్ కారిడార్ అక్కడ రాబోతుందన్నారు.

**విశాఖపట్నంలో అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్**

విశాఖపట్నాన్ని ప్రపంచంలోనే నెం. 1 ఐటీ హబ్‌గా తయారు చేయాలన్నది తమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్ అభివృద్ధి చేయబోతున్నామన్నారు. ఉత్తరాంధ్రను ఫార్మా హబ్‌గా తీర్చిదిద్దుతామని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభయ్యాక విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎయిర్ కనెక్టివిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అయితే కేవలం పోర్టులు, ఎయిర్ పోర్టులు ఉంటే మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందినట్లు కాదని, ఆయా రంగాల్లో సాధించిన అభివృద్ధి ద్వారా వచ్చిన సంపద సమాజంలో అన్నివర్గాలకు పంపిణీ చేయడమే అసలైన అభివృద్ధి అన్నారు. దేశంలో రెండో అతిపెద్ద ఎయిర్ పోర్టుగా నేడు హైదరాబాద్ ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందిందని, దీనిద్వారా సృష్టించిన సంపదతో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జీఎంఆర్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం ద్వారా విశాఖపట్నంలో దేశంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

**ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మహా విశాఖ**

విశాఖపట్నంను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో విశాఖలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ రాబోతుందన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులను వేగవంతం చేస్తామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది గతం మాట... ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలతో త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలు ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్రంలో యువ ఐఏఎస్ అధికారి సారథ్యంలో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడీబీ)ను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. దీని ద్వారా సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన అనుమతులు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈడీబీ క్రియాశీలకంగా పని చేయబోతుందని, ప్రస్తుతం దేశంలో తొమ్మిదో అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న విశాఖను రాబోయే అయిదేళ్లలో ఐదో అతిపెద్ద ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జీఎంఆర్ చేస్తున్న కృషిని లోకేశ్ అభినందించారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

**రూ.17 వేల కోట్లతో పోర్టుల అభివృద్ధి: మంత్రి జనార్దన్ రెడ్డి**

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వాన వేగవంతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.17 వేల కోట్ల వ్యయంతో పీపీపీ విధానంలో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులు శరవేగంగా నిర్మితమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ పైప్‌లైన్‌లో ఉందన్నారు. మౌలిక సదుపాయాల వృద్ధిలో భాగంగా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నామన్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. గ్లోబల్ మార్కెట్‌కు దీటుగా విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తామన్నారు. పీపీపీ మోడ్‌లో క్రిటికల్ ఇన్‌ఫ్రా, హౌసింగ్ ప్రాజెక్టులు చేపడతామన్నారు. చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో ఇన్‌ఫ్రా అభివృద్ధిలో భాగంగా విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. కొత్తగా గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రాబోతున్నాయన్నారు.

**18 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి: ఎంపీ భరత్**

రాబోయే 18 నెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విశాఖ ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో విశాఖపట్నం దేశంలో 10వ నగరంగా ఉండగా, ఎయిర్ కనెక్టివిటీ విషయంలో మాత్రం 27వ స్థానంలో ఉందన్నారు. ఈ గ్యాప్‌ను సరిదిద్దాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖపట్నం నుంచి ఇంటర్నేషనల్ ఎయిర్ కార్గో ప్రారంభమైందన్నారు. వ్యక్తిగత విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేసుకునేలా త్వరలో రాష్ట్రంలో పీఎం సూర్య పథకం ప్రారంభం కాబోతుందన్నారు. దీని ద్వారా విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు చౌకగా విద్యుత్ లభిస్తుందన్నారు. విశాఖ నగరంలో ఇప్పటికే ప్రారంభమైన ఇన్‌ఫ్రా ప్రాజెక్టులపై మంత్రి లోకేశ్ దృష్టిసారించి, వేగంగా పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు. షీలానగర్-సబ్బవరం రోడ్డు విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయని, అనకాపల్లి-భీమిలి రోడ్డు విశాఖపట్నం నగరం గుండా వెళ్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి 12 ఫ్లైఓవర్లను ప్రతిపాదించినట్లు చెప్పారు. ఎలివేటెడ్ హైవే రోడ్డు నిర్మించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక మార్గాలను అన్వేషిస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీతో హౌసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంత్రివర్గంలో యువ నాయకత్వంతో విశాఖ నగరం వేగవంతంగా అభివృద్ధి సాధించబోతోందని, ఇందుకు పారిశ్రామికవేత్తలు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలన్నారు.

## ఆ విషయంలో జగన్‌కు శిక్ష తప్పదు..

**విజయవాడ:** తిరుమల లడ్డూని కల్తీ చేసి వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వేంకటేశ్వరస్వామి భక్తులు, ఏపీ ప్రజలు ఆయణ్ని క్షమించరని అన్నారు. లడ్డూ కల్తీ చేసి అపరాచానికి పాల్పడిన ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వారధి కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. "జగన్ హయాంలో లడ్డూ తయారీ నాణ్యతలో వైసీపీ నేతలు రాజీపడ్డారు. కమీషన్లకు కక్కుర్తి పడి నేతి సరఫరాలో నిర్లక్ష్యం వహించారు. పవిత్రమైన ప్రసాదంలో కొవ్వు కలిపి అపవిత్రం చేశారు. కల్తీ జరిగిందని ల్యాబ్ రిపోర్టుల ద్వారా నిర్ధారణ అయ్యింది. కోట్లాది మంది భక్తుల మనోభావాలను జగన్ దెబ్బతీశారు. టీటీడీ ఆస్తులు వేలం వేసేందుకు యత్నించారు. శ్రీవారి నిధులు దారి మళ్లించేందుకు కుట్రలు చేశారు. వాటి కన్నా ఇప్పుడు చేసిన నేరం అమానుషం. ఈ అపచారం చేసిన వ్యక్తులందరినీ కఠినంగా శిక్షించాలి.

టీటీడీ బోర్డులో బీజేపీ నేతలు ఉన్నారని నింద మా పార్టీ నేతలకు ఆపాదించాలని జగన్ చూస్తున్నారు. టీటీడీ వ్యవహారాల్లో జగన్, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి తప్ప సభ్యులందరూ డమ్మీలే కదా. ఆ ముగ్గురూ నిర్ణయాలు తీసుకుని బోర్డు మీటింగ్‌ల పేరుతో ఆమోదించేవారు. జగన్ తాను చేసిన తప్పుల నుంచి దృష్టి మళ్లించేందుకు బీజేపీ నేతల పాత్ర ఉందని చెబుతున్నారు.


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# యర్రగొండపాలెం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలత సస్పెండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఎర్రగొండపాలెం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలత సస్పెండ్ అయ్యారు. స్థానికంగా ఓ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఆమె వ్యవహరించారంటూ ' భూమి లేకపోతేనేం.. రిజిస్ట్రేషన్ చేస్తాం! ' అనే శీర్షికతో బుధవారం ఒక దినపత్రికలో వార్తా కథనం వచ్చింది. దీనిపై విచారణ జరిపి వాస్తవ నివేదికను ఇవ్వాలని జిల్లా రిజిస్ట్రార్ ఏ.బాలాంజనేయులును కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. పత్రికా కథనం వాస్తవమేనని, ప్రభుత్వ రికార్డులలో లేని సర్వే నంబరు(557-3)తో సదరు భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ నిర్ధారించి కలెక్టరుకు నివేదిక సమర్పించారు. అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించవద్దని కలెక్టర్ స్పష్టం చేయడంతో ఈ నివేదికను ఆధారంగా చేసుకుని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హేమలతను సస్పెండ్ చేస్తూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ డి.ఐ.జి. పుష్పలత బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. విచారణ అనంతరం హేమలత పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఒంగోలు ఎంపీ మాగుంటను ఫోన్‌లో పరామర్శించిన సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట పార్వతమ్మ స్వర్గస్తులైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట సుబ్బరామరెడ్డి మనవడు మాగుంట సుబ్బరామ్ బాబుతో ఫోన్‌లో పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం తరపున మంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో పార్వతమ్మకి అంత్యక్రియలు ఏర్పాటు చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు.

# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. బుధవారం ఉదయం కొండపి నియోజక వర్గ కేంద్రంలో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. త మీమ్ అన్సారియా తో కలసి ప్రతి ఇంటికి వెళ్లి 100రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి గడపలోనూ ఇది మంచి ప్రభుత్వం... మనసున్న ప్రభుత్వం అంటూ మంత్రితో ఆయా కుటుంబసభ్యులు మమేకమయ్యారు. "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా కొండపి గ్రామంలో 50 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ, 100 రోజులు పూర్తిచేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మన జిల్లాలోని మద్దిరాలపాడు గ్రామంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజికి పింఛన్ దారులకు 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీల అభివృద్ధికి ఊపిరి పోశారన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని మంత్రి గుర్తుచేశారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 74 ఏళ్ల వయస్సు లో 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, వరద ప్రభావం తగ్గేవరకు ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడపడానికి గొప్ప విజన్ నాయకుడు, పరిపాలన దక్షతకలిగి దూరదృష్టి ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రి గా ఉన్నందున అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు. ఈ వంద రోజుల పాలనలో జిల్లాలో 10 కోట్ల రూపాయలతో 3 సాంఘిక సంక్షేమ హాస్టల్ బిల్డింగ్ లకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొండపిలోని గురుకుల పాఠశాలకు 13 లక్షల రూపాయలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు 14 లక్షలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి 143 కోట్ల రుపాయలు మంజూరైనట్లు మంత్రి వివరించారు. అలాగే 15 కోట్ల రూపాయలతో 5 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందని మంత్రి తెలిపారు. 2014-19 కాలంలో 13,616 మంది ఎన్టిఆర్ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని, వారికి రావాల్సిన బిల్లులు త్వరలో చేలించేలా వెరిఫికేషన్ జరుగుచున్నదని, లబ్ధిదారులందరికి త్వరలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబర్ 1 నుండి అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామ సభలు నిర్వహించి పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ బుధవారం కొండపిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ నెల 20 తేదీ నుండి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అంటే ఏమిటి, వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన (తరువాయి 4లో...)

# కొత్తగా ఎంపికైన కార్పొరేషన్ చైర్మన్లతో సీఎం చంద్రబాబు సమీక్ష



**నామినేటెడ్ పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి**

**సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఏపీ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన నేతలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశ (తరువాయి 4లో...)

# ఒంగోలులో ఫ్లెక్సీల వార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఒంగోలు నగరంలోని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతుండడంతో దానికి సంబంధించిన ఫ్లెక్సీలను ఒంగోలు నగరంలో బాలినేని అభిమానులు ఏర్పాటు చేశారు. అయితే బుధవారం సదరు ఫ్లెక్సీలను కొన్నిచోట్ల గుర్తు తెలియని కొంతమంది చించి వేయడంతో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎ ఆర్ దామోదర్‌ని కలిసి ఫ్లెక్సీలు చించి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో (తరువాయి 4లో...)



# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం






వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు రానున్న వంద రోజుల్లో ఏమేమి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, అన్నీ రంగాలో జిల్లాను ఎలా అభివృద్ధి చేయాలని అనే ఒక విజన్ ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగిందన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో జరుగుచున్న మీ కోసం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను చేపట్టేందుకు 140 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యాక్రమాలు, రైతాంగానికి ఉపయోగపడేలా పొలం బడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లలో 2.69 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అర్హత వుండి పెన్షన్ రాలేని వారికి అక్టోబర్ నెల నుండి గ్రామా సభలు నిర్వహించి అర్హత గల పెన్షన్ లబ్దిదారులను గురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రోగ్రాం కింద రాబోవు 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుచున్నాదన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే జరుపుకుంటూ ఇల్లు మంజురైన లబ్దిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు జరుగుచున్నవని, ప్రజలు కుడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయి తమ గ్రామాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీ శ్రీనివాస రావు పొలం బడి కార్యక్రమం వివరాలను, ఆవశ్యకతను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ శ్రీ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఉషారాణి, తహసిల్దార్ శ్రీ మురళి, కొండపి నియోజక వర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఫ్లెక్సీల వార్

బాలినేని మాట్లాడుతూ కావాలని తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. ఎవరైతే ఫ్లెక్సీలను చించివేసారో వాళ్లపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఎస్పీ కూడా తప్పు చేసిన ఎవరైనా శిక్షిస్తామని తెలిపారని బాలినేని అన్నారు. ఆయనతో పాటు కొంత మంది జనసేన నాయకులు కూడా ఉన్నారు. బాలినేనితో ఉన్న జనసేన నాయకులు ఒంగోలు ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారు.



## కొత్తగా ఎంపికైన కార్పొరేషన్ చైర్మన్లతో సీఎం చంద్రబాబు సమీక్ష



కార్యక్రమానికి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హాజరయ్యారు. తొలుత సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసి వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఏపీ టూరిజం కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు చంద్రబాబుకు నూకసాని బాలాజీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన అంశాలను తెలిపారు. ప్రభుత్వంలో పదవి అనేది ఒక బాధ్యత. మనలో ఎక్కడా అహంకారం కనిపించకూడదు. ఏ పదవిలో ఉన్నా ప్రజా సేవకులు అని గుర్తు పెట్టుకోవాలి. ప్రజల కంటే మనం ప్రత్యేకం అని భావించకూడదు. మన నడవడిక, తీరు ప్రజలు గమనిస్తారు. మన ప్రతి కదలికా, మాటా, పని గౌరవంగా, హూందాగా ఉండాలి. ముందుగా చెప్పినట్లు మూడు పార్టీల వారికి పదవులు ఇచ్చాము. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకమైన విధానాన్ని పాటించాము. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో మంచి కసరత్తు చేసి పదవులు ప్రకటించాం. ఫేజ్ 1లో ముందుగా కొందరికి పదవులు ఇవ్వగలిగాం. ఇంకా నామినేటెడ్ పోస్టులు ఉన్నాయి..లిస్టులు ఉంటాయి. కొందరు నాయకులు తొందర పడుతున్నారు...ఇది మంచి పద్దతి కాదు. మన పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని గుర్తుపెట్టుకోవాలన్నారు. పార్టీ టిక్కెట్ ఇవ్వలేకపోయిన వారికి మొదటి లిస్టులో కొంత వరకు అవకాశం ఇచ్చామన్నారు. కష్టపడిన వారికి మొదటి లిస్టులో ముందుగా అవకాశాలు ఇచ్చాం....మీకు అవకాశాలు వచ్చాయి అంటే...మిగిలిన వారు పనిచేయలేదు అని కాదు. అర్హత లేదు అని కాదు. జైలుకు వెళ్లిన వాళ్లు, ఆస్తులు కోల్పోయిన వాళ్లు, కేసులు ఎదుర్కొన్న వారు ఉన్నారు. పార్టీకి ఎవరు ఎలా పనిచేశారో నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లు ఉన్నారు...ప్రతి ఒక్కరికి న్యాయం చెయ్యాలి అనే విషయంలో స్పష్టంగా ఉన్నాం. కష్టపడిన ఏ ఒక్కరిని విస్మరించం. నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయం పాటించాం. జనాభా దామాషా లెక్కన బిసిలకు నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. మీ విభాగాలపై ముందుగా బాగా స్టడీ చేయండి. ఏ కార్యక్రమాలు చేపట్టవచ్చు అనేవిషయాలపై లోతుగా కసరత్తు చేయండి. పెట్టుబడుల రాబడట్టడంలో పరిశ్రమల ఏర్పాటు చేయడంలో ఎపిఐఐసీ పాత్ర కీలకం. మౌళిక సదుపాయాల కల్పనతో పెద్ద పెద్ద కంపెనీలను తీసుకురావచ్చన్నారు. మనం పరిశ్రమల కోసం భూములు సేకరిస్తే.... గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు వాటిని కేటాయించి లక్ష్యం నెరవేరకుండా చేసింది. పరిశ్రమలు వస్తే ఉపాధి, ఉద్యోగాలు వస్తాయి... కానీ జగన్ ఇళ్ల స్థలాల పేరుతో వాటిని ఇచ్చాడు. ఆర్టీసీని నిలబెట్టాలి....ఎలక్ట్రిక్ బస్సులు తేవాలి.... కార్గో పెంచాలి. నేతలకే కాదు....ట్రాక్ రికార్డుల ఆధారంగా చిన్న స్థాయి నేతలకు కూడా కార్పొ రేషన్ లలో అవకాశాలు ఇచ్చాం. బాగా పనిచేయండి....ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి. కష్టపడి పనిచేస్తే మరిన్ని మంచి అవకాశాలు వస్తాయి.....మనకు వచ్చిన విజయాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరు పనిచెయ్యాలి. సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెర్స్ అని నేను, పవన్ కళ్యాణ్ గారు చెప్పాం. అదే అంతాపాటించాలి. 15 రోజుల్లో వరద సాయం అందించాం.....మళ్లీ బాధితులను నిలబెట్టే ప్రయత్నంచేశాం. ఇది మన విధానం...దీనికి అనుగుణంగా మీరు పనిచేయాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలతో కలిసి, సమన్వయంతో మీరంతా పనిచేయాలని కోరుతున్నా. మీ వల్ల కూటమి ప్రభుత్వానికి పొలిటికల్ గెయిన్ ఉండాలని.... నామినేటెడ్ పదవులు పొందిన అందరికి ఆల్ ది బెస్ట్ విషెస్ అని చంద్రబాబు చెప్పారు.

## వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఒంగోలులోని సుందరయ్య భవన్ రోడ్ లో హాస్పటల్ ఎక్కువగా ఉండడంతో, వాహనదారులు ఎక్కువగా తిరుగుతూ ఉండే రోడ్డు కాబట్టి వాహనదారులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ పోలీస్ వారు ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో సెంటర్ పార్కింగ్ ఏర్పాటు చేశారు. వాహనదారులు హాస్పిటల్స్ ముందు వెహికల్స్ పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ వారు సూచించిన సెంటర్ పార్కింగ్ లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని ట్రాఫిక్ సి.ఐ పాండురంగారావు తెలిపారు ఆయనతోపాటు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.




## దామాచర్ల సత్యను కలిసి శుభాకాంక్షలు తెలిసిన డ్వామా ఏపీడీ వెంకటస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఆంధ్రప్రదేశ్ పోర్టు, హార్బర్స్ నిర్వహణ కమిటీ (మారిటైమ్) చైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్యకి ఒంగోలు క్లస్టర్ ఏ పీ డి పి.వెంకటస్వామి, సిబ్బంది తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## 37వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం 37వ డివిజన్‌లోనే 88వ బూతు నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మేడికొండ మోహన్ రావు, యూనిట్ ఇన్‌చార్జి ఆలా నరసింహారావు, 81వ బూత్ ఇంచార్జ్ నిడమానురి పావని, 80వ బూతు ఇంచార్జి అజయ్ బాబు, 86వ బూత్ ఇంచార్జ్ పోటు పద్మావతి, 88వ ఇంచార్జి బెజవాడ మురళీకృష్ణ సచివాలయ సిబ్బంది, 88వ బూత్, బీజేపీ నాయకుడు వేణు, 88 బూత్ జనసేన నాయకుడు రాయని సతీష్ బాబు, ఆర్పీ రాజేశ్వరి, డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దర్శి డీఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు



(వెలుగు న్యూస్, దర్శి, సెప్టెంబర్ 25)

దర్శి డీఎస్పి లక్ష్మీనారాయణను కొనకనమిట్ల మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయనకు శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, చౌదరి, మువ్వ కాటంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు నివాళులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 25)

గాన గంధర్వులు,అజరామర గాయకుడు, స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా పొదిలి లోని స్థానిక డాక్టర్ లక్ష్మి నారాయణ క్లినిక్ చిన్ననాటి స్నేహితుల బృందం నందు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాడిన పాటలను ఔత్సాహిక గాయకులను ప్రోత్సాహిస్తూ నిర్వహించిన పలు కార్యక్రమాలను గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితుల బృందం సభ్యులు షేక్ మహమ్మద్ రఫీ, బండి అశోక్,షేక్ యాసీన్, షేక్ యస్థాన్ రోటి, డాక్టర్ కొనిజేటి లక్ష్మి నారాయణ, నీలకంఠం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ ఆదాలను కలిసిన కల్లూరి లక్ష్మీరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులుగా నియమితులైన ఆదాల ప్రభాకర్‌రెడ్డిని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేస్తాం

## ముంపు గ్రామాల సమస్యలు త్వరగా పరిష్కరిస్తా

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 25)

రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం లక్ష్యమని యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు పెద్దారవీడు మండలం సుంకేసుల పంచాయతీలో నిర్వహించిన ప్రజా వేదికలో పాల్గొన్నారు. అంతకుముందు ఆయన రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వైసిపి పాలనలో పంచాయతీల అభివృద్ధిని గాలికి వదిలివేసి సర్పంచులు అధికారులను నిర్వీర్యం చేశారన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలు లేవన్నారు తన పాలన కాలమంతా ప్రజలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్ రాష్ట్రంలో ఒక అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదు అన్నారు. రాష్ట్ర పాలన అంతమొందించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజులలోనే ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలైన సుంకేసుల, కలనూతల, గుండంచర్ల నిర్వాసితులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలోనే నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుచేసి వెలిగొండ ప్రాజెక్టు నీళ్లు నింపుతామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కి పేర్లు నమోదు కాని వారు మరియు వయస్సు తప్పులు పడినవారు సరి చేసుకునే విధంగా అధికారులకు చర్యలు చేపడతామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ అమలు చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల కాలంలో ముంపు గ్రామాలకు సంబంధించి పుచ్చకాయ పల్లె, సుంకేసుల కొండ ప్రాంతానికి 51 లక్ష రూపాయల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ మండల పార్టీ కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచి రమేష్, మాజీ సర్పంచి అనుముల ప్రసాదు, మాజీ



జెడ్పిటిసి జండా రవి, సర్పంచి రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచి మరిపూడి కాశయ్య, మండల ఉపాధ్యక్షులు, పాముల పోర్రాజు, కాశీ రావు, నాయకులు కొండారెడ్డి, మాది సర్పంచి వెంకటేశ్వర్లు, అధికారులు ఎంపీడీవో రాజ్కుమార్ నాయక్, ఎమ్మార్వో సైంధవ కుమార్, అగ్రికల్చర్ ఏఓ, బుజ్జి బాయ్, ఎంఈఓ, సచివాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో తేజు డెవలపర్స్ అధినేత

## తోట శ్రీనివాసులురెడ్డి, సినీ హీరో రోహిత్‌రెడ్డి భేటీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

నెల్లూరు నగరంలోని వీపీఆర్ నివాసంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో తేజు డెవలపర్స్ అధినేత తోట శ్రీనివాసులు రెడ్డి, సినీ హీరో రోహిత్ రెడ్డి తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వంద రోజుల పరిపాలన అద్భుతంగా సాగిందని, ప్రజలకు మంచి సేవలు అందించారని ప్రశంసించారు. కోవూరు, బుచ్చి పరిసర ప్రాంతాల్లో తమవంతుగా పేద ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు ఎప్పుడు తమ వంతుగా సహాయ,సహకారాలు అందించేందుకు ముందుంటామని తెలిపారు. వీరితోపాటు పాముూరు విజయ్ భాస్కరరెడ్డి, చైతన్యకుమార్ రెడ్డి , కేదార్ నాథ్, జనసేన శ్రీనివాసులు రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

# మాగుంట పార్వతమ్మ మృతికి కాంగ్రెస్ నాయకుల సంతాపం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాగుంట సుబ్బి రామరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ మరణవార్త తెలిసిన వెంటనే బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "థాలి భజావో" కార్యక్రమంలో మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం నెల్లూరు నగరంలోని మాగుంట సుబ్బిరామరెడ్డి స్వగృహంలో పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుర్కపల్లి నాగలక్ష్మి , సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్ , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కైపు వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పార్వతమ్మ ఆదరణ మరచిపోలేం

## మాజీ మంత్రి బాలినేని





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాగుంట పార్వతమ్మ అకాల మరణం తనను ఎంతో బాధించినదని మాజీ మంత్రి. బాలినేని శ్రీనివాసరెడ్డి తన సంతాప సందేశం లో అన్నారు. బుధవారం నెలూరులో మాగుంట పార్వతమ్మ పార్ధివదేహంకు బాలినేని నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బాలినేని మాట్లాడుతూ ఆమెను ప్రకాశం జిల్లా వాసులు ఎన్నటికీ మరచిపోలేరని అన్నారు.ఆమె చూపిన, ఆదరణ, ప్రేమ జీవితాంతం మరచిపోలేను అని పేర్కొన్నారు. ఆమె మీద ఎన్నికల్లో పోటీ చేయడం కొంత బాధ కలిగించిదని, అయితే పోలింగ్ అయిన పక్కరోజు పార్వతక్క తనకు ఫోన్ చేసి మాట్లాడిందన్నారు. ఆమె తనపై చూపిన ఆదరణకు ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని గుర్తు చేసుకున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేయాలి

## పిడిఎస్‌యు డిమాండ్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)

ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడియస్ యు) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎల్, రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు కామ్రేడ్ ఎల్,రాజశేఖర్ ఉలవపాడు మండల కేంద్రం వచ్చిన సందర్భంగా జూనియర్ కళాశాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 150 మంది విద్యార్థిని,విద్యార్థులు చదువుతున్నారని, వారందరూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజు బస్సుల్లో, ఆటోల్లో వస్తున్నారని ఒక్కొక్కసారి సమయానికి బస్సులు అందక సకాలంలో కాలేజీలకి రాలేక ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది దాతలు ముందుకు వచ్చి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం వలన కళాశాలలో గతం కంటే విద్యార్థిని విద్యార్థుల హాజరు సంఖ్య పెరిగిందని, గత 30 సంవత్సరాల క్రితం ఉలవపాడు మండల కేంద్రంలో కళాశాల విద్యార్థులకు వసతిగృహం ఉండేదని, అనంతర కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వలన వసతిగృహం మూసి వేశారని, అందువలన ప్రభుత్వం స్పందించి వెంటనే కాలేజీ విద్యార్థులకు వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా గల సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని, హాస్టల్లో నివసించే విద్యార్థులపై పెచ్చులూడి ఎప్పుడు పడి ఎవరికి ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులందరూ భయం భయంగా నివసిస్తున్నారని, గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్న హాస్టల్ భవనాన్ని పునర్ నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం చేశారని, ఇటీవల ఉలవపాడు మండలాన్ని సందర్శించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావుకు కూడా హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో మెనూ సరిగా అమలు చేయడం లేదని, హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని, తిరిగి పునర్ నిర్మాణం చేయాలని విన్నవించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శిథిలావస్థకు చేరిన సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనాన్ని డమాలిష్ చేసి పునర్ నిర్మాణం చేయాలని, లేని యెడల విద్యార్థుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్, శ్యాం, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వాసంరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, సెప్టెంబర్ 25)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపొలూరు పంచాయతీ నందు మంగళవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ అడ్డగోలు పరిపాలనలో రాష్ట్ర సంక్షోభంలోకి వెళ్లిందని సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని, సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రతి సమస్యని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రతి సమస్య స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తమ వద్దకు తీసుకుని వస్తుందని ప్రతి సమస్యను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిశీలించి పురస్కరిస్తున్నామని తెలియజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రతి సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తున్నారని, సూపర్ 6 పథకాలతో రాష్ట్ర ముందుకు వెళుతున్నాను తెలియజేశారు. పై కార్యక్రమంలో ఆర్డీవో చంద్రముని, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీమంత్రి పరసారత్నం, తహసీల్దార్, ఎంపీడీవో, సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, తేజ రెడ్డి, దేగ సుధాకర్ రెడ్డి, మరియు సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మకు నివాళులు

(షణ్ముఖ వెలుగు, కావలి, సెప్టెంబర్ 25)

కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో గురువారం స్వర్గస్తురాలైన మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ కావలి ప్రజల అమ్మ మాగుంట పార్వతమ్మ మరణం రాజకీయ పార్టీలకు కావలి పట్టణ ప్రజలకు తీరని లోటని నిత్యం కావలి పట్టణంలో ఎవరో ఒకరితో మమేకమవుతు తన భావాలు పంచుకునేంత కావలితో మమేకమైంది పార్వతమ్మ జీవితం మరువ లేనిదని తెలిపారు. నా రాజకీయ ఆరెంగేట్రం మాగుంట పార్వతమ్మ దయే జలదంకి సొసైటీ అధ్యక్షుడిగా..జలదంకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేయడం పార్వతమ్మ ఆశీస్సులతోనే నంటూ గుర్తు చెసుకున్నారు. భర్త మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చి మెట్టినింటికి పుట్టినింటికి వన్నెతెచ్చిన మహనీయురాలు మాగుంట పార్వతమ్మ అని కొనియాడారు. నిత్యం ప్రజా సేవకై పరితపించిన మానవతా మూర్తి మాగుంట పార్వతమ్మ అని జన్మనిచ్చిన తల్లి కంటే మాగుంట పార్వతమ్మ దగ్గర పది నిమిషాలు కూర్చుంటే ఆ అనుభూతిని మర్చిపోతాం అంటు తమ విశ్వాసం వ్యక్తం చేసారు. సామాన్య కార్యకర్త కోసం జిల్లా కలెక్టర్ నుంచి ముఖ్యమంత్రి వద్దకు సైతం వెళ్లి పని పూర్తి చేయడం ఆమె నైజం ఈరోజు మనం నడిచే కావలి ట్రంకు రోడ్డు ఆ మహాతల్లి బిక్షకావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డుగా నామకరణం చేస్తున్నామన్నారు. త్వరలో మున్సిపాలిటీలో తీర్మానం కూడా చేస్తాం అంటూ తెలిపారు.





# ప్రభుత్వ లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు

## రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

మాజీ పార్లమెంటు సభ్యురాలు, మాజీ శాసన సభ్యురాలు మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతాయని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆమె అంత్యక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నీ పర్యవేక్షించవలసిందిగా ఆయన ఆదేశించారు. ఒంగోలు పార్లమెంటు సభ్యురాలుగా, కావలి శాసనసభ్యురాలుగా ఆమె చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆనం వెల్లడించారు.

# సూపర్ 6 అంతా తుస్
# ప్రభుత్వ మొద్దు నిద్ర లేపేందుకే "తాళి బజాఓ"



డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)
పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో తాళి బజాఓ కార్యక్రమం, ఒంగోలు పట్టణ కలెక్టర్ ఆఫీసు ముందు నిర్వహించారు. 2024 ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీలు చేసిన వాగ్దానాలను, సూపర్ 6 పేరుతో చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, బిజెపి పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిన నేపథ్యంలో, మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని నిద్ర లెపేందుకే కాంగ్రెస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమం చేపట్టిందని డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా పేర్కొన్నారు. 100 రోజుల్లో ప్రభుత్వం కూటమి ప్రభుత్వం చేసింది ఏమి లేదు కానీ ' ఇది మంచి ప్రభుత్వం' అని గత వైసిపి ప్రభుత్వం మాదిరిగానే ఇంటింటికీ స్టికర్స్ వేస్తున్నారు అన్నారు. రైతులకు హామీ ఇచ్చిన ?20,000 ప్రభుత్వం ఇవ్వలేదు అని, ఖరీఫ్ సీజన్ పోయి రబీ సీజన్ కూడా వస్తున్న రైతన్నలకు సాయం అందలేదు. 100 రోజుల్లో ప్రభుత్వం నడపడంలో కేంద్రంలో కూడా ఎన్డీఏ కూటమి విఫలం అయ్యిందని రాష్ట్ర కాంగ్రెస్ ఉపధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అన్నారు. మహిళలకు హామీ ఇచ్చిన 1500 రూపాయలు ఇవ్వకుండా, 3 ఉచిత సిలిండర్లు ఇవ్వకుండా మహిళలను మోసం చేసింది కూటమి ప్రభుత్వం. ఇంటిలో చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంత మందికి ఏడాదికి ?15,000 ఇస్తాం అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సమయంలోనే విద్యా సంవత్సరం మొదలు అయ్యింది, అయినా కూడా తల్లికి వందనం పథకం అమలు చేయలేదు అని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తుర్కపల్లి నాగలక్ష్మి అన్నారు. డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ పక్క రాష్ట్రాలులోని కర్ణాటక, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత రవాణా పథకాన్ని అమలుపరచారు. మరి కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అధ్యాయనం చేయడానికి సమయం పడుతుంది, ఆగస్టు 15 అన్నారు. తర్వాత దీపావళి తర్వాత అమలు చేస్తామన్నారు. కనీసం క్రిస్మస్‌కు అయిన అమలు చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత చంద్రబాబు హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు అని అన్నారు. సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున ఇవ్వవలసిన ఉద్యోగాలకు కాను ఇప్పటి దాకా 16 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మిగిలిన ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా కీర్తి గాంచిన తిరుపతి వెంకటేశ్వర స్వామిని 100 రోజుల వైఫల్యం నీ కప్పిపుచ్చుకునేందుకు, రాష్ట్ర ప్రజల దృష్టి మరల్చేందుకు వాడుకుంటూ నీచరాజకీయాలు కూటమి ప్రభుత్వం చేస్తుంది అన్నారు. తిరుపతి ప్రసాదం లడ్డూ అపవిత్రం, మలినం అయ్యింది అని రాజకీయం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సిట్‌ను వేయడం తగదు అని అన్నారు. పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేసిన విధంగా సీబీఐ ఎంక్వైరీ వేయాలి అని అన్నారు. అప్పుడే అసలు నిజాలు బయిటకు వస్తాయి అని అన్నారు. జూన్ నెలలో వచ్చిన నివేదికను ఇప్పుడు బయట పెట్టి రాష్ట్ర ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పగడాల పెద్ద రంగా స్వామి, పుట్లూరు కొండా రెడ్డి, దేవరపల్లి సుబ్బా రెడ్డి, జావేద్ అన్వర్, పాలపర్తి విజేష్ రాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్దంది మల్లికార్జున, షేక్ రసూల్, ఉంగరాల శ్రీను, మన్నం ప్రసన్న రాజు, బొడ్డు సతీష్, మెడబలికి వెంకటేశ్వర్లు, గోరంట్ల కోటేశ్వరరావు, షజిద్ ఖాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేహాన్న భాను, యూత్ కాంగ్రెస్ నాయకులు కైపు వెంకట కృష్ణా రెడ్డి, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)
మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ హైస్కూల్లో బుధవారం ఒంగోలు హార్ట్ ఫుల్ నెస్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన జీవీ శేషయ్య పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఉల్లాసం మానసిక ఒత్తిడి పరీక్షలు అంటే భయం పోగొట్టి ఒత్తిడిని తగ్గించే మార్గములను చక్కగా వివరించారు. ఈ మార్గాల ద్వారా విద్యార్థులు ఏ సబ్జెక్టులోనైనా ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపుర నిర్మాణాలకు వసూలు చేసిన ప్రతి పైసాకి లెక్క ఉంది

తప్పుడు ఆరోపణలు తగదు

మీడియాతో చెన్నకేశవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ పెనుగొండ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 25)
పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి నాలుగు గోపురాలు, రంగనాయక మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, భేరి మండప నిర్మాణాల కోసం భక్తుల వద్ద నుండి సేకరించిన ప్రతి పైసాకు లెక్క ఉందని, రసీదులు ఉన్నాయని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ కేశవరావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన పలువురు కమిటీ మాజీ ప్రతినిధులతో కలిసి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెనుగొండ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆశీస్సులతో తాము ఆలయ కమిటీ బాధ్యతలు చేపట్టి నాలుగు గోపురాలు, ఇతర నిర్మాణాల కోసం సంకల్పం తీసుకున్నామన్నారు. ఇందుకు గాను దాదాపు 11 కోట్ల రూపాయల అంచనాలు వేసి దాతల వద్ద నుండి విరాళాలు సేకరించే పని ప్రారంభించామన్నారు. 8 కోట్లకు పైగా దాతల ద్వారా, రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కోటి రూపా యలకి పైగా ఇంకా అవసరం ఉందని వివరించారు. ఇప్పటివరకు దాతలు ఇచ్చినది, ప్రభుత్వం నుండి వచ్చినది మొత్తం 8,25,99,028 రూపాయలు కాగా,8,28,99 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. హామీలు ఇచ్చిన భక్తుల నుంచి ఇంకా డబ్బులు వసూలు చేయాల్సి ఉందన్నారు. ప్రతి పైసా కి లెక్క ఉంది, రసీదులు ఉన్నాయని, దాతలకు అనుమానం ఉంటే మా వద్దకు వచ్చి నివృత్తి చేసుకోవాలి అని కోరారు. ఒకరిద్దరు లెక్కల విషయం లో తప్పుడు ఆరోపణలు చేయడం విచారకరం అని కేశవరావు ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో గోపాలుని హరిహర రావు,సూరె సురేంద్ర,పిన్నిక చక్రపాణి, సుబ్రహ్మణ్యం, రమేష్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# మాగుంట పార్వతమ్మ మృతి

పార్దేవ దేహం నెల్లూరుకు చేరిక
పార్వతమ్మ మృతితో మాగుంట కుటుంబంలో తీవ్ర విషాదం
నేడు పట్టణంలోని మాగుంట లేఔట్‌లోని
తన సొంత స్వగ్రామం నుండి అంతిమయాత్ర ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)
ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యురాలు, కావలి మాజీ శాసన సభ్యురాలు, దివంగత స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి, ఒంగోలు ప్రస్తుత పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి స్వయానా వదిన అయి పార్వతమ్మ బుధవారం మరణించారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలోని అపోలో హాస్పిటల్ వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ ఉంది. బుధవారం ఉదయం మరణించినట్లు అపోలో హాస్పిటల్ డాక్టర్లు ధ్రువీకరించారు. ఆమె మరణ వార్త తెలియడంతోనే ఒక నెల్లూరు జిల్లాలోనే కాక, ప్రకాశం జిల్లాలో కూడా మా గుంట అనుచరులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, పార్టీలకతీతంగా ఉన్న మిగతా పార్టీ నాయకులు అందరూ శోకసముద్రంలో మునిగిపోయారు. స్వర్గీయ మాగుంట పార్వతమ్మ ఆమె భర్త మా గుంట సుబ్బరామిరెడ్డి చనిపోవడంతో ఆమె రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తొలుత ఒంగోలు పార్లమెంటు సభ్యులు పోటీ చేసి గెలుపొందారు. అనంతరం రాజకీయ సమీకరణాల దృష్ట్యా కావలి నుండి శాసనసభ్యురాలుగా పోటీ చేసి గెలుపొందడం జరిగింది. ఆమెకు ఈ రెండు జిల్లాల్లో కూడా ఎక్కువ అనుచర వర్గం ఉంది. ప్రస్తుతం ఆమె మరిది మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీ తరపున ఒంగోలు ఎంపీగా కొనసాగుతున్నారు. ఆమె వయస్సు రిచా, కుటుంబ కారణాలగా కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటుంది. ఆమె మరణ వార్త తెలియడంతోటే చెన్నై నుంచి ఎప్పుడు పార్థివ దేహం నెల్లూరుకు వస్తుందని ఉదయం నుండే ప్రజలు ఆమె స్వగ్రామం వద్ద వేలాదిమంది కాచుకొని ఉండడం గమనార్హం.

పలువురు ప్రముఖులు సంతాపం

మాజీ పార్లమెంట్, ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ మరణ వార్త ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, వివిధ యూట్యూబ్ల ద్వారా తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అటు నెల్లూరు జిల్లా నుంచి, ప్రకాశం జిల్లా నుంచి సంతాప సందేశాలు పంపించారు. నెల్లూరు జిల్లాలో మాగుంట ఫ్యామిలీకి రాజకీయంగా ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. వారు ఏ రాజకీయ పార్టీలో ఉన్న ప్రజాసేవకే అంకితమయ్యారు. ఆమె భర్త కీ.శే మాగుంట సుబ్బరామిరెడ్డి బతికున్నంత వరకు కూడా ఇటు నెల్లూరు జిల్లాలోనూ, అటు ప్రకాశం జిల్లాలోనూ పలు సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మనలను పొందినారు. అదే తరహాలో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సతీమణి మాగుంట పార్వతమ్మ కూడా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నాళ్ళను పొందారు.

అంతిమయాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి

గురువారం ఉదయం పట్టణంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న ఆమె స్వగ్రామం నుండి అంతేమయాత్ర జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె అంతిమయాత్రలు ఇటు నెల్లూరు జిల్లా నుండి కాక, అటు ప్రకాశం జిల్లా నుంచి కూడా వందలాదిమంది తరలి వచ్చే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ముందుగా ఇంటి వద్ద విఐపిలకు, సామాన్య ప్రజలకు ఆమెను సందర్శించి నివాళు లర్పించేందుకు బార్‌కేడ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# గొల్లపాలెం గ్రామంలో దారి లేని అంగన్‌వాడీ స్కూలు

- పిల్లలు రాకపోకలకు ఇబ్బంది - స్కూల్ చుట్టుపక్కల పిచ్చి చెట్లు

చోద్యం చూస్తున్న అధికారులు

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, సెప్టెంబర్ 25)
తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం గొల్లపాలెం గ్రామంలో ఉన్న అంగన్వాడి స్కూల్‌కు అతి దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. పిల్లలు అంగన్వాడి స్కూల్‌కు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ ముందు ఉన్నటువంటి కాలువను దాటుకోలేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ ఇరువైపుల గడ్డీ దట్టంగా ఉంది. ఈ విషయంపై అంగన్వాడీ కార్యకర్తలు కానీ ఆయలు కానీ గ్రామస్తులు కానీ పట్టించు కోవడం లేదు అంగన్వాడీ డ్యూటీ లో ఉన్నటువంటి వారు యూనిఫామ్ వాడటం లేదు. ఏదో డ్యూటీకి వస్తున్నాం పోతున్నాం అన్నట్లు ఉన్నారు. ఈ అంగన్వాడీ స్కూల్ కి సంబంధించిన అధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)
మండల పరిధిలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి (డిఐఓ) డాక్టర్ ఉమామహేశ్వరి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కరేడు 1 సచివాలయం పరిధిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. సంబంధిత ఏఎన్ఎం ద్వారా రికార్డు పరిశీలించారు. వ్యాక్సిన్ సరళిని కూడా పరిశీలించడం జరిగింది. తదనంతరం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఓపి విభాగాన్ని అలాగే వ్యాక్సినేషన్ రూంని వ్యాక్సిన్ నిలువ చేసే పద్ధతిని పరిశీలించడం జరిగింది హై రిస్క్ గర్భవతుల రికార్డులు పరిశీలించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులపై ఆరా తీయడం జరిగింది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. గర్భవతులకు, పిల్లలకు ఇచ్చేటటువంటి వ్యాధి నిరోధక టీకాలు ఎవరికి మిస్ అవ్వకుండా ఇవ్వాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం గాయత్రీ పద్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలాగాయపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)
ఉలవపాడు మండల పరిధిలోని అలగాయపాలెం రైతు భరోసా కేంద్రం నందు బుధవారం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ ఐ వెంకటేష్, డాక్టర్ జ్యోతి శాస్త్రవేత్తలు పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నులిపురుగుల నివారణ చర్యలు అనగా 200 కేజీల వేప పిట్టు 100 కేజీల ఆవు పేడతో ఒక లీటర్ పిసిలో మైసిన్‌ంపి ఎస్ బింయు ఎస్ బింసుడోమైనాస్ ంట్రైకోడెర్మా కలిపి 15 రోజులు మగ్గబెట్టి పొలంలో చల్లుకుంటే వేరు కుళ్ళు మొదలు కుళ్ళు ఎండ తెగుల సహజ సిద్ధంగా పురుగుమందులు లేకుండా అరికట్టవచ్చని చెప్పారు. నూతన వేరుశనగ రకాలు వంట మార్పిడి కచ్చితంగా పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఏడిఏ పి.అనసూయ ఏవో తిరుమల జ్యోతి, హెచ్ ఓ బి జ్యోతి, వెటర్నరీ డాక్టర్ నాగమణి ఫిషర్ యాక్ట్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, రైతులు పకృతి వ్యవసాయ సిబ్బంది అయినా కృష్ణారెడ్డి అలగాయపాలెం రైతులు, టెంకాయ చెట్ల పాలెం రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కిషోర్‌ను కలిసిన ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 25)
పామూరు నూతన ఎస్ఐ టి కిషోర్‌బాబుని పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో తన మిత్రబృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంట హ్యూమన్ రైట్స్ జిల్లా కన్వీనర్ గాడి మహేంద్ర, షణ్ముఖ వెలుగు దినపత్రిక ఆర్సీ ఇన్‌ఛార్జి మాల్యాద్రిరెడ్డి, టౌన్ నాలుగోవ వార్డ్ మెంబర్ అవుల నారాయణ, పుప్పాల రామూర్తి, షేక్ అఫ్రిద్, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో రెండు రోజులు సంతాప దినాలు

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, కావలి, సెప్టెంబర్ 25)
కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ మృతి పట్ల రెండు రోజులు సంతాప దినాలుగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. తన అధికార కార్యక్రమాలు కూడా ఈ రెండు రోజులు పాటు పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేగాక నెల్లూరు పట్టణంలో, కావలిలో, ప్రకాశం జిల్లాలో పలుచోట్ల ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆమె అనుచరులు, శ్రేయోభిలాషులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పండిట్ దీన్ దయాలుకు ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, సెప్టెంబర్ 25)

పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మాముడూరులో బుధవారం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అల్లంపాటి నారాయణరెడ్డి, బిజెపి నాయకులు యానాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గిరీష్ మృతి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, సెప్టెంబర్ 25)

మండల కేంద్రమైన చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గిరీష్ విధులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా నెల్లూరు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఆరోగ్య సిబ్బంది తెలిపారు ఆయన మృతికి ఆరోగ్య సిబ్బంది. మండల ప్రజలు, అధికారులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## మాముడూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, చేజర్ల, సెప్టెంబర్ 25)

చేజర్ల మండలం మాముడూరు సచివాలయంలో మండల వ్యవసాయ అధికారి శశిధర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బాలయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయంపై లాభసాటిగా ఉండేందుకు పలు విషయాలను పలు రకాల పంటలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మాముడూరు గ్రామ రైతులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాగుంట పార్వతమ్మకు ఆదాల అశ్రు నివాళి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన బుధవారం సాయంత్రం మాగుంట నివాసంలో అనారోగ్యంతో మరణించిన మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి అశ్రు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి మాగుంట పార్వతమ్మ కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి మాగుంట పార్వతమ్మ మరణానికి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన వారిలో నెల్లూరు విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, ఆగాల శ్రీనివాసరెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, బెల్లంకొండ వెంకయ్య, కార్యా నవీన్ తదితరులు ఉన్నారు.

# అవోపా ఉచిత కంటి, పంటి, ఆయుర్వేద, వాస్కులర్ మెగా వైద్య పరీక్షా శిబిరానికి విశేష స్పందన



### సౌజన్యకర్త కాకుబాళ్ నగేష్





(షణ్ముఖ వెలుగు, ఆదోని, సెప్టెంబర్ 25)

ఆదోని పట్టణంలో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరగని రీతిలో 15 మంది డాక్టర్లతో 35 మంది వైద్య సహాయకులతో తో రెండు మెడికల్ కాలేజీలు మూడు పెద్ద ఆసుపత్రుల అనుసంధానంతో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి (అవోపా), వరల్డ్ అర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో శాంతిరాం ఆస్పత్రి, మెడికల్ కాలేజ్ పూర్ణిమ మెడికల్ కాలేజ్, నిసర్గ ఆయుర్వేద ఆస్పత్రి ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్, ఎన్టీఆర్ వైద్య సేవ(ఆరోగ్య శ్రీ) సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబాళ్ నాగేష్ సౌజన్యంతో. జరిగిన ఉచిత కంటి, పంటి, ఆయుర్వేద, వాస్కులర్ శిబిరానికి అశేష స్పందన లభించిందని, దాదాపు 1186 పేషెంట్లు హాజరై 18 వైద్య విభాగాలలో ఉచిత సంప్రదింపులు, మందులు, వైద్య సేవలు పొందారని ఆదోని పట్టణ అవోపా వామ్ అధ్యక్షుడు వంగదారి శ్రీనాథ్ గుప్తా తెలిపారు. దాదాపు 83 మంది ఉచిత కంటి ఆపరేషన్లకై (ఎన్టీఆర్ వైద్య సేవ, ఆరోగ్యశ్రీ సహాయంతో) నంద్యాల శాంతిరాం ఆస్పత్రికి వెళ్లారని, ఉచిత కంటి పరీక్షల ఆపరేషన్ల శిబిరం,అర్హులైన వారికి, డాక్టర్ సలహా మేరకు ఉచిత కంటి ఆపరేషన్లు, రాను పోను ఉచిత రవాణా సౌకర్యం, లభిస్తుందన్నారు. ఉచిత దంత పరీక్షల శిబిరం, అర్హులైన వారికి రూ.2000 వరకు విలువైన ఉచిత దంత వైద్య పరీక్షలు, (స్కేలింగ్) ఎక్స్రే రే, మందులు, లభిస్తుందన్నారు. ఉచిత రక్తనాళాల పరీక్షల శిబిరం, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.4,500 విలువగల వైద్య పరీక్షలు ఉచితంగా లభించిందని సౌజన్య కర్త కాకుబాళ్ నగేష్ వివరించారు. ఈ శిబిరంలో ఎన్నో రకాల చర్మము , జుట్టు సమస్యలు , స్త్రీ సంబంధిత సమస్యలు, థైరాయిడ్ గర్భాశయ సమస్యలు, ఫిషర్ , పైల్స్ , ఫిస్టులా, మలబద్ధకం, వెన్నెముక సమస్యలు ,ఆర్థరైటిస్, రుమటాయిడ్, మొదలగు సమస్యలకు వృత్తి నైపుణ్యం గల, ఆధీకృత 8 మంది ఆయుర్వేద డాక్టర్లతో ఉచిత పరిష్కార మార్గాలు, అవసరమైన వారికి మందులు అందజేయబడినాయని తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలాపన ముఖ్య అతిథులైన టీజీ పాండురంగయ్య, శెట్టి రాచోటి సుధాకర్, 16 మంది వైద్యులచే కన్నుల పండుగగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవోప , వామ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనాథ్ గుప్తా , డైమండ్ రఘు, కోశాధికారి యాదగిరి వెంకటేశ్వర్లు , వెంకటేష్ బాబు,ప్రతాప్ ఈరన్న శెట్టి, విజయ్ కుమార్, టీటీఈ రవి, రత్నయ్య, రాజేష్, కిరణ్, రామకృష్ణ, కాలేపల్లి విశ్వనాథ్, మాకం శ్రీధర్, అవో ప , మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారుమమతా శ్రీ, సంగీత, హిమ విందు, వంకదారి గీత, శ్రీదేవి, అనిత అనూష తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట పార్వతమ్మకి నివాళులర్పించిన మాగుంట అభిమానులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ బుధవారం తెల్లవారుజామున చెన్నైలో అనారోగ్యంతో అకాల మరణం పొందారు. విషయం తెలిసిన ప్రకాశం జిల్లా మాగుంట అభిమానులు, శ్రేయోభిలాషులు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. బుధవారం ఉదయం ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పుష్పమాలంకరణ చేసి ఆమెకు ఘన నివాళులర్పించారు. మంచితనానికి, మానవత్వానికి, దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనమైన మాగుంట పార్వతమ్మ రాజకీయ, అభివృద్ధి పనులు, ప్రజాహిత సేవా కార్యకలాపాలలో ప్రముఖ పాత్ర వహించారని వారు తెలిపారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామం వాస్తవ్యులు బెజవాడ రామిరెడ్డి భూదేవమ్మ దంపతులకు ఆమె 27-07-1947న జన్మించారు. 1967 ఫిబ్రవరి 19న మాగుంట సుబ్బరామరెడ్డితో పార్వతమ్మ వివాహం జరిగింది. ఆమె సంతానం కుమారుడు విజయ్‌రెడ్డి (ఇటీవల మరణించారు) , కుమార్తె మాలిని, ఆమె కోడలు మమత, మనుమడు జూనియర్ సుబ్బరామరెడ్డి, అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి, మనుమడు అనీష్ వున్నారని వారు తెలిపారు. 1996 నుండి 1998 వరకు ఒంగోలు పార్లమెంట్ సభ్యురాలిగా, 2004 నుండి 2009 వరకు కావలి అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యురాలిగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఆమె లేని లోటు ఇటు ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు, అటు కావలి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు తీర్చలేని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయినాబత్తిన ఘనశ్యాం, బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాద్, కుప్పా రంగనాయకులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, కండె శ్రీనివాసరావు, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, బొద్దులూరి నరసింహులు, కుమారస్వామి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, రతన్ రాజు, మేడిద రవి, షేక్ నజీర్, చిలిపి శ్రీనివాసరెడ్డి, శీలం రాము, షేక్ ముజీబ్, పిఏ రామకృష్ణ, ఇతర అభిమానులు పాల్గొన్నారు.

## బద్దిపూడిలో పౌష్టికాహార మహోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)

మండల పరిధిలోని ఉలవపాడు సెక్టార్ బద్దిపూడి పంచాయతీలో సిడిపిఓ అరుణ ఆదేశాల మేరకు పౌష్టికాహారం మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు న్యూట్రిషన్ ఫుడ్ గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీలో అందించే పౌష్టికహారం లబ్దిదారులు మాత్రమే తినేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిఒక్కరు శుభ్రత పాటించాలని వ్యక్తి గతంగానే కాక పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మాస్టర్ చంద్రమౌళి, తల్లులు కార్యకర్తలు, యమున. ప్రసన్నలక్ష్మి సూపర్వైజర్ అంజమ్మ పాల్గొన్నారు.

## బాలినేనిని జనసేనలోకి చేర్చుకోవద్దు

### తెలుగు యువత ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డిని జనసేన పార్టీలోకి చేర్చుకోవద్దంటూ ఒంగోలు నగరం నందు తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రకాశం జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక చర్చి సెంటర్ వద్ద నుంచి హోటల్ కోలాస్ వరకు ప్లకార్డులు చేతబూని ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలుగు యువత నాయకులు చేవిలో పువ్వు పెట్టుకొని మోకాళ్లపై నిలుచొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు టిడిపి కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులు బనాయించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేన పార్టీలోకి తీసుకోవద్దని కోరారు. భూ కబ్జాలు, దాడులతో బాలినేని గడిచిన అరాచక పాలన సాగించారు అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో కీలకంగా వున్న పవన్ కళ్యాణ్ కార్యకర్తల మనో భావాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని అన్నారు. కార్యకర్తలను కాదని బాలినేనిని పార్టీలోకి తీసుకుంటే వివాదాలు తలెత్తుతాయని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బొడ్డపాటి వెంకట్, టీడీపీ, ఐ.టి.డీపీ,తెలుగు యువత నగర అధ్యక్షులు నలమోతు రమేష్, ఒంగోలు పార్లమెంట్ ఐటీడీపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు, వై. వేణుగోపాల్, ఉమర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో కల్తీ పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి

### ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)

తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు తయారీలో కల్తీ జరిగిందని జరుగుతున్న వ్యవహారంపై వెంటనే సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మన దేశంలోనే ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి ప్రసాదం భక్తులకు ఎంతో ఇష్టమైనటువంటిదని లడ్డు యొక్క రుచి ఏ ఒక్క దేవస్థానంలో తిరుపతి లడ్డు రుచి కమ్మదనము దొరకదని అలాంటి లడ్డు ప్రసాదం పై జరుగుతున్న ప్రచారంపై కాలయాపన కాకుండా విచారణ జరిపి నిజ, నిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు మరియు ఇతర రాష్ట్రాల్లోని వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని శ్రీనివాసులు ఆవేద వ్యక్తపరిచారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు.

# మాగుంట పార్వతమ్మ మృతిపై పలువురు సంతాపం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

మాజీ పార్లమెంటు సభ్యురాలు, శాసనసభ్యురాలు మాగుంట పార్వతమ్మ బుధవారం వేకువ జామున మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతూ చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిలతోపాటు పార్టీలకు అతీతంగా పలువురు రాజకీయ నాయకులు ఆమె మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఆమె, ఆమె భర్త స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి చేసిన సేవలను నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా ప్రజలు మరువలేరని వారి సంతాప సందేశాలు వ్యక్తపరిచారు.

**నేడు పుట్టినరోజు వేడుకలు రద్దు**

నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించాలని తొలుత కార్యకర్తలు ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ రూరల్ పరిధిలోనే మాగుంట అంతేమయాత్ర జరగనున్నందున పుట్టిన రోజు వేడుకలను రద్దు చేసుకుంటున్నట్లు స్వయానా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దన్నారు. ఆమెకి ఆమె సంతాప సూచికంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు కఠిన తరం చేస్తాం

సిఐ వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 25)

పొదిలి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు కఠిన తరం చేస్తామని సీఐ టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారిపైనా 2 వేల పెనాల్టీ విధించడం జరుగుతుందన్నారు. ఇందులో ఎవరిని పేక్షించేది లేదన్నారు. స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో వన్ వే ట్రాఫిక్ లో నిబంధనలను అతిక్రమించి ప్రయాణిస్తున్న వాహనాలపై చట్టపరంగా పెనాల్టీలు విధించారు సీఐ టి వెంకటేశ్వర్లు. మరో మారు వాహనదారులు తప్పిదం చేస్తే జైలు శిక్ష తప్పదన్నారు సిఐ టి వెంకటేశ్వర్లు. వాహన తనిఖీ కార్యక్రమంలో సీఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

నగరంలోని సంతపేట పశు వైద్యశాల ఆవరణలో రీజినల్ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రీజినల్ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల కోసం, డిప్యూటీ డైరెక్టర్ రూంకు రూ.20 లక్షలు నిధులు మంజూరు చేసి ద్వారకార ఈ భవనాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ ప్రయోగశాల ద్వారా రీజినల్ వైరుగా ఉన్నటువంటి పశువుల వ్యాధి నిర్ధారణ మరియు పోస్టుమార్టం కూడా చేసే అవకాశం ఉందని ఆమె తెలిపారు. నియోజకవర్గ కేంద్రాల్లో పశువ్యాధి నిర్ధారణ కేంద్రాలు ఉన్నాయని అక్కడ సరిగా రిపోర్ట్ రాకపోతే జిల్లా కేంద్రానికి తీసుకొస్తే ఇక్కడ ఆ రిపోర్టులను ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువలన ఈ కేంద్రం చాలా ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు మదన్, నావిశెట్టి బ్రహ్మయ్య, తోటకూర వెంకట్రావు, బొల్లి లేని వాసు కృష్ణ, నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు పశువైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# లింగసముద్రం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం

## పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 25)





కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం గ్రామంలో, బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఇంటింటికి తిరిగి 100 రోజుల పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. వంద రోజుల ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం... మన మంచి ప్రభుత్వం. నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వం అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో దారుణపరిస్థితులు చూసిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడపగలిగే సత్తా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని ఎమ్మెల్యే తెలిపారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంగల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గుర్తుచేశారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల కోసం దాదాపు 10 రోజుల పాటు దగ్గరుండి వారికి సేవలు అందించిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,400 కోట్లు పంపిణీ చేసి దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. ఎంతో మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ ను పునః నిర్మాణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిదేనని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను" రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించమన్నారు. మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది. వెనక్కి వెళ్లిన కంపెనీలన్నీ తిరిగి వస్తాయన్నారు. లింగసముద్రం మండలంలో గత ఐదేళ్లలో రాక్షస పాలన కొనసాగిందని, తెలుగుదేశం పార్టీ నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఎమ్మెల్యే అన్నారు. మండలంలో టిడిపి కార్యకర్త మిరపతోటను ధ్వంసం చేస్తే, కనీసం కేసు కట్టలేదని అన్నారు. కానీ తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెడతామని తెలిపారు. 24 గంటల పాటు ప్రజల మధ్యలోనే ఉంటూ, ప్రజల కోసం పనిచేస్తానని, రాబోయే ఐదేళ్లలో గ్రామాల్లో 100% సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా వేదికలో 14 డ్వాక్రా సంఘాలకు 2.48 కోట్ల రుణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తర్వాత మొక్కలు నాటారు. లింగసముద్రం వెళుతున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు వెంగళాపురం గ్రామం దగ్గరే టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వందలాదిగా తరలివచ్చి లింగసముద్రం వరకు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ, గుర్రంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సీతామహాలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాల్ రావు, మాజీ ఎంపీపీ గూడూరి కల్పన, గ్రామ టిడిపి అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, సర్పంచ్ పులి పెదరాఘవులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొణిదల శ్రీనివాసులు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు.

# పంటల నివారణ చర్యల పై అవగాహన

ఏవో వెంకటేష్




(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 25)

మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో బుధువారం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ , అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు. వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. గుండ్ల సముద్రం గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలను గుర్తించి పంటలలో వచ్చే చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే ఉద్యానవన పంటలు అయిన మిరప పంట యొక్క నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహనా చర్యలు తెలిపారు. ఈ ముఖ్య కార్యక్రమంలో మద్రిపూడి ఉద్యాన వన విస్తరణ అధికారి ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు రఘువీర్ , పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్లను కలసిన పెంచలకోన డిప్యూటీ కమిషనర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ను పెంచలకోన దేవస్థానం నూతన డిప్యూటీ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెంకటగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పులా మొక్కను అందజేశారు. పెంచలకోనను వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిప్యూటీ కమిషనర్‌కు సూచించారు. ఆయన వెంట పెంచలకోన దేవస్థానం మాజీ ధర్మకర్త పీర్ల సోమయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.



# ఆదాలకు అభినందనలు తెలిపిన మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా నియమితులైన ఆదాల ప్రభాకర్ రెడ్డిని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారి కుటుంబ సభ్యులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# లడ్డు ప్రసాదం కలుషితానికి కారకులైన వారిని శిక్షించాలి

## జనసేన నాయకులు గునుకుల కిషోర్








(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)
తిరుమలకు వెళ్లడం ఎందుకు తిరుమల సెట్ ఇంట్లో వేసుకునే ఆనందపడతాం అనుకున్న జగన్ మెట్లెక్కి తిరుమల తిరుపతి దేవస్థానానికి చేరుకుంటానన్నాడు అంటే ఏదో అపస్థుతి అని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. తప్పు జరిగింది తన హయాంలోనని మరిచిపోయాడా..? లేక తడుముకుంటున్నాడా... తెలియాల్సి ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదమైన లడ్డులో వాడిన కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వుకు సంబంధించిన అవశేషాలు ఉన్నాయని తద్వారా హిందూ ధర్మానికి భంగం వాటిల్లిందని...అపచారాన్ని 11 రోజులు ప్రాయశ్చిత్త దీక్షతో దేవదేవుని వేడుకుంటున్న పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో గత మూడు రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నాయకులు వీఆర్ సెంటర్ నందు గల గణపతి ఆలయంలో పూజలు జరిపారు. పవన్ కళ్యాణ్ దీక్ష సఫలీకృతమై ప్రజలకు అంతా మంచి జరగాలని కోరుకున్నారు. హిందూ సనాతనము ధర్మానికి భంగం కలిగినప్పుడు కూడా హిందువులు మాట్లాడకపోతే ఎలా...? సెక్యులరిజం ముసుగు లో మాట్లాడే వారందరికీ ఒకటే ప్రశ్న. మేం పరమతాన్ని దూషించలేదు...మా మతాన్ని కాపాడుకోవాలని చూస్తున్నామన్నారు. ఏ మతం పైన దాడి జరిగినా ఖండించగలిగి ఉండాలన్నారు. హిందువుల ఆలయాల మీద విగ్రహాల మీద దాడి జరిగినప్పుడు మిన్నకున్న జగన్ నోరు ఇప్పుడు లేస్తుందన్నారు. హిందూ దేవాలయాలు, మతస్థులపై జరుగుతున్న దాడులను ఖండించేందుకు దేశవ్యాప్తంగా సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని, లడ్డు ప్రసాదంలో వాడిన ఆవు నెయ్యి కలుషితానికి కారకులైన ప్రతి ఒక్కరిని శిక్షించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, జనసేన నాయకులు సుజయ్, ఆలియా, కోలా విజయలక్ష్మి, సుభాషిణి, బెల్లపు సుధా మాధవ్, గుర్రం కిషోర్, సురేంద్ర పిల్లేల, కాకు మురళీ, శ్యామ్, సూరి, కన్నా, మహేష్, అహమ్మద్, మహేష్ శర్మ, వెంకటేశ్వర రావు, శ్రీనివాసులు, రేణుక, నందిని, ప్రసన్న, మౌనిష్, తదితరులు పాల్గొన్నారు.

## కసుమూరు గంధ ఉరుసు మహోత్సవానికి విస్తృత ఏర్పాట్లు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)
శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ కరీముల్లాషా ఖాదరి 247వ ఉరుసు మహోత్సవ నిర్వహణపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్షించారు. నెల్లూరు ఆర్డీఓ మలోలా, డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్, సీఐ పోతుగుంట సుబ్బారావు, తహసీల్దార్ నాగినేని శ్రీనివాసులు, వక్ఫ్ బోర్డు ప్రతినిధులతో పాటు అన్నిశాఖల అధికారులతో ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో సోమిరెడ్డి చర్చించారు. సెప్టెంబర్ 29, 30, అక్టోబర్ 1వ తేదీల్లో జరిగే ఉరుసుకు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉరుసు ఉత్సవం వైభవంగా సాగేలా చూడాలని సూచించారు. కసుమూరు చెరువుకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను సోమిరెడ్డి ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, వైద్యశిబిరాల నిర్వహణ, లైటింగ్ సౌకర్యం మెరుగుపరచడంతో పాటు భక్తుల సంఖ్యకు అనుగుణంగా బయో టాయ్ లెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సౌకర్యాల కల్పనలో ఏ అవాంతరం వచ్చినా తన దృష్టికి తేవాలని అధికారులను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు.

## ఆదాలకు అభినందనలు తెలిపిన ఏపీ స్టేట్

### ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)
నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా నియమితులైన ఆదాల ప్రభాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్.

## వెంకటేశ్వరస్వామి దేవాలయం పరిశుభ్రత



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 25)
భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణము లోని రా చర్ల రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ మాట్లాడుతూ బిజెపి సిద్ధాంత కర్త, ఏకాత్మతా మానవతా వాదం రూపశిల్పి పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని అన్నారు. భారత దేశంలోని గ్రామాల స్వపరిపాలన వికేంద్రీకరణ ద్వారా దేశ అభివృద్ధి ముడిపడి ఉందని తెల్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్‌రెడ్డి, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాధుల్ల, నియోజకవర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, యువ నాయకులు కె కృష్ణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు శివపురం రవి, కుమార్ పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 25)
ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పట్టణంలోని ఏరియా వైద్యశాలలో కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ దేశ సమగ్రత వికాసం కోసం రాజకీయాలు నిస్వార్థంగా పనిచేయాలని ఆచరణలో నిరూపించిన మహానుభావులు దీనదయాళ్ అన్నారు. వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాధుల్ల, నియోజక వర్గ ఎస్ సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,జిల్లా ఓ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము, రమేష్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 25)
స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో ఒంగోలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ' స్వచ్ఛతా హీ సేవా ' కార్యక్రమంలో భాగంగా స్థానిక డీమార్ట్ కూడలిలో ఇనుప వ్యర్థాలతో రూపొందించిన నెమలి విగ్రహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ. సుజాతలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ గతంలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో ఒంగోలు నగరం అవార్డులు కూడా గెలుచుకుందన్నారు. గత ఐదేళ్లలో ఒంగోలు నగర సుందరీకరణ గురించి ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. మళ్లీ నగర సుందరీకరణ పనులను వేగవంతం చేస్తామని, అన్ని ముఖ్య కూడలి ప్రాంతాల్లో వ్యర్థ పదార్థాలతో రూపొందించిన కళాకృతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాగుంట పార్వతమ్మ మరణంతో రాష్ట్రం గొప్ప మానవతావాదిని కోల్పోయింది

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 25)
ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఎంపీ, కావలి అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ మరణం తీరని లోటు అని, రాష్ట్రం ఓ గొప్ప మానవతావాదిని కోల్పోయిందని సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి ఫోన్ ద్వారా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. మాగుంట పార్వతమ్మ గతంలో తన తాత కొండపల్లి పైడితల్లి నాయుడు బొబ్బిలి ఎంపీగా ఉన్న సమయంలో ఎంపీగా పనిచేశారని నాటి జ్ఞాపకాలను మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆమె సంపన్న రాయకీయ కుటుంబం నుంచి వచ్చినా, సామాన్యుడి బాధను అర్థం చేసుకొని, సామాన్యుడు సేవలో తన జీవిత పర్యంతం పరితపించిన పార్వతమ్మ, పేదలకు "అమ్మ"గా పేరు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. ప్రతి పేదవాడు తమకు "అమ్మ" తోడుంది అనే భరోసాను, ధైర్యాన్ని ఆమె కల్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోనిబరాన్ని, గుండె ధైర్యాన్ని ప్రసాదించాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## బదిలీపై వెళ్తున్న ఉదయ్ కుమార్‌ని ఘనంగా సత్కరించిన సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)
బదిలీపై గుంటూరు వెళుతున్న చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి.ఉదయ్ కుమార్ ను ఆ కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. 2018లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు వచ్చిన ఆయన తొలుత డ్వామాలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పనిచేశారు. అనంతరం 2020 సెప్టెంబరు నుంచి చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులుగా విధులు చేపట్టారు. కొంతకాలం బాపట్ల జిల్లాకు కూడా చేనేత, జౌళి శాఖ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘకాలం జిల్లాలో ఉదయ్ కుమార్ అందించిన సేవలను ఈ సందర్భంగా ఈతముక్కల, చీమకుర్తి, ఉలిచి, అమ్మనబ్రోలు చేనేత సొసైటీల అధ్యక్షులు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వీ.భీమయ్య, డెవలప్మెంట్ ఆఫీసర్ డీ.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కే.నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయం రూ.1.3 లక్షలు

### ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి అందజేత

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 25)
విజయవాడ వరద బాధితుల సహాయార్థం కంభం మాజీ సైనికులు తమ వంతు సహకారంగా రూ.1,30,000ల చెక్కును గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సంక్షోభంలో ఉన్నప్పుడు బాధితులకు సహాయం అందించిన మాజీ సైనికులకు పేరు పేరునా అభినందనలు తెలిపారు.



# సింగరాయకొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి



ప్రతిరోజు రెండు పూటలా పోలీస్ వాహనంతో గస్తిమమ్మరం
వాహనదారులకు పాదచారులకు ట్రాఫిక్ సమస్య క్లియర్
ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచని సింగరాయకొండ పోలీసులు
గతంలో ఇరువైపుల రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్న వైనం
రోడ్లు అక్రమ దారులకు పూర్తిస్థాయిలో చెక్కుపెట్టిన ఎస్ఐ మహేంద్ర

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 25)
ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలో కందుకూరు రోడ్డు జంక్షన్ వద్ద నుంచి పాకల రోడ్డు జంక్షన్ వరకు రోడ్లకు ఇరువైపుల చిరు వ్యాపారస్తులు పలు వ్యాపారస్తులు ఆర్ అండ్ బి రోడ్లను పూర్తిస్థాయిలో వారి వారి ఇష్టానుసారంగా ఆక్రమించుకొని తమ తమ వ్యాపార లావాదేవీల కొరకు వారు లబ్ధి పొందే విధంగా వారి ఇస్తాను సారంగా అడ్డు అదుపు లేకుండా వ్యాపారాలు చేసుకుంటూ మమ్మల్ని అడిగే వారు ఎవరు అని పలువురు వ్యాపారస్తులు పాఠశాలలతో వాహనదారులతో ఘర్షణలకు దిగిన రోజులు కూడా ఉన్నాయి చిరు వ్యాపారస్తులకు అయితే అడ్డు అదుపు లేకుండా రోడ్లను సైతం ఆక్రమించుకొని వారి హవా కొనసాగించారు అది ఇటీవల కాలం వరకు ఇక్కడే డామిట్ కదా అడ్డం తిరిగింది. సింగరాయకొండ పట్టణంలోని ఇటీవల కాలం వరకు రోడ్లకు రెండు పక్కల ఆక్రమణదారులు హవా కొనసాగింది కానీ ఇటీవల కాలంలో సింగరాయకొండ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి మహేంద్ర ఒక్కసారి పట్టణంలోని రోడ్లకు ఇరువైపులా తమ పోలీస్ వాహనంలో సిబ్బందిని ఎక్కించుకొని పాకల రోడ్డు వద్ద నుంచి కందుకూరు రోడ్డు జంక్షన్ వరకు క్షుణ్ణంగా పరిశీలించాడు. ఇది వాస్తవం అయితే ఇటు వాహనదారులకు అటు పాదసారులకు అటు ప్రయాణికులకు పెద్ద సమస్య గా మారింది కనీసం రోడ్డు మీద ఎదురెదురుగా వాహనాలు వస్తే కనీసం సైడ్ మార్జిన్ లో తొలగాలి అన్న అక్కడ చిరు వ్యాపారస్తులు వారి సొంత స్థలం లాగా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు ఇది గమనించిన ఎస్సై బి మహేంద్ర వెంటనే తమ కింది స్థాయి పోలీస్ సిబ్బంది ద్వారా విషయాలు మొత్తం తెలుసుకున్నాడు అనంతరం ఆయన స్వయంగా మఫ్టీలో ద్విచక్ర




వాహనం మీద రోడ్లమీద తిరిగి అన్ని కోణాల్లో పరిశీలించాడు చివరకు చిన్న చిన్న వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించుకొని వాహనదారులకు ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల ట్రాఫిక్ సమస్య కూడా పెద్ద కీలకంగా మారిందని ఆయన తెలుసుకున్నాడు ఇక వేణు వెంటనే తన క్రింది స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకొని జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు సింగరాయకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య ఆధ్వర్యంలో ఎస్సై బి మహేంద్ర వెనువెంటనే ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ఎట్టకేలకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పోలీస్ సిబ్బందిని వెంటబెట్టుకొని తమ పోలీస్ వాహనంలో రోడ్లకు రెండు పక్కల కొయ్యం, కుయ్యం అని పోలీస్ సైరన్ తో మ్రోగించుకుంటూ పోలీసు వాహనాన్ని చిరు వ్యాపారస్తులు ఆక్రమించుకున్న స్థలం పక్కన తమ వెహికల్ ఆపుకొని వారిని ఆ స్థానంలో నుంచి ఎట్టకేలకు చరిత్ర సృష్టించి సుమారు పది అడుగులు వెనక్కి ఆక్రమ దారులను వెనక్కి పంపించిన ఘనత సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర మరియు పోలీస్ సిబ్బందికి దక్కిందని సర్వత్ర ప్రజలు ప్రత్యేకంగా వారి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు ఒకవైపున ఆక్రమ దారులను తొలగిస్తుంటే మరోపక్క పోలీసులపై ఇన్ని ఒత్తిళ్లు వచ్చినా వారు మాత్రం వెనకడుగు మాత్రం వేయటం లేదు ఇది పోలీస్ అంటే ఒకపక్క విమర్శలు వస్తున్నప్పటికీ మరోపక్క పోలీసులు మాత్రం వారు డ్యూటీని వారు నిర్విరాడంబరంగా తమ పని తాను చేసుకుంటూ చట్టం పని చట్టం చేసుకుంటుంది అన్న రీతిలో వారు ముందుకు కదులుతూ రోడ్లకు రెండు పక్కల అనగా ఆర్ అండ్ బి రోడ్లు ఇరువైపులా పూర్తిస్థాయిలో ఎన్నో సంవత్సరాల క్రితం నుంచి రోడ్లను ఆక్రమించుకొని ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిని పూర్తిస్థాయిలో 10 అడుగుల దూరం వెనక్కి పంపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలో వ్యాపారాలు చేసుకోవచ్చని వ్యాపారాలు చేసుకోవచ్చని ఎస్సై బి మహేంద్ర చిరు వ్యాపారస్తులకు సున్నితంగా అటు హెచ్చరిస్తూ ఇటు మందలిస్తూ అటు బొజ్జగిస్తూ తనదైన పోలీస్ శైలీలో వ్యాపారస్తులను వెనక్కి పంపించిన ఘనత ఎస్సై బి మహేంద్ర కి మరియు సింగరాయకొండ పోలీసులకు దక్కిందని ప్రజలు ప్రత్యేకంగా సింగరాయకొండ పోలీస్ యంత్రాంగం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రతిరోజు రెండు పూటలా అనగా ఉదయం సాయంత్రం పోలీస్ వాహనంతో బయలుదేరి సిబ్బందిని వెంటబెట్టుకొని ఎన్ని ఒడిదుడుకులు వస్తున్నప్పటికీ వాటిని ఏమాత్రం లెక్క చేయకుండా ఎస్సై బి మహేంద్ర ఆర్ అండ్ బి రోడ్లు రెండు పక్కల ట్రాఫిక్ సమస్య ప్రజల సమస్య పాదసారుల సమస్య కి పూర్తిస్థాయిలో క్లియర్ చేయించిన ఘనత ఆయనకే దక్కిందని అన్ని వర్గాల ప్రజలు చెప్పుకుంటున్నారు అయితే మరొక విషయం ఉంది ఇంత సాహసం వాస్తవముగా ఏ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నిన్న మొన్నటి వరకు చేయలేదు ఒకే ఒక్కడు సింగరాయకొండ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి మహేంద్ర మరియు పోలీస్ సిబ్బందికి దక్కిందని ప్రజలు చెప్పుకుంటున్నారు దీంతో పట్టణంలో రెండు వైపులా రోడ్లకు పూర్తిగా ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం చేశారు.

# సంజీవని తెచ్చిన మొట్ట మొదటి ఔషధ నిపుణులు







## (ఫార్మసిస్టు) ఆంజనేయ స్వామి
## డాక్టర్ ఇల్లూరి జీవన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 25)
బిట్స్- బెల్లంకొండ ఫార్మసీ కాలేజీ లో అంతర్జాతీయ ఔషధ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫార్మసిస్ట్ డే) ఫార్మసీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పొదిలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవన్ రెడ్డి ప్రసంగిస్తూ... వైద్యుల వెనుక ఉండి వారిని ముందుకు నడిపించే అసలైన నాయకులు ఫార్మసిస్టులన్నారు. త్రేతా యుగంలో లక్ష్మణ స్వామికి(మూర్ఛిల్లిన సందర్భంగా) సంజీవని తెచ్చిన మొట్టమొదటి ఫార్మసిస్ట్ - ఔషధ నిపుణుడు ఆంజనేయ స్వామియే నన్నారు. ఫార్మసిస్టులు అయిన ఔషధ వేత్తలు మన పూర్వీకులు అందించిన జ్ఞానంతో పాటు ప్రకృతి నుండి మందులు కనుగొని యు యు టు లాగా నోబెల్ బహుమతి వైపు వైపు అడుగులు వేయాలన్నారు. ఫార్మసీ విద్యార్థులు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని తక్కువ ధరకు నాణ్యమైన డ్రగ్స్ అందించా లన్నారు. ప్రపంచమంతా ఆరోగ్యమయం చేయాలని అప్పుడే సర్వేజనా సుఖినోభవంతు సూక్తి అమలులోకి వస్తుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న బిట్స్ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు గారు ప్రసంగిస్తూ... రోగికి వైద్యం చేసి ఔషధాల ద్వారా ప్రాణం పోసేది వైద్య నిపుణులు డాక్టర్లు అయితే...ఆ ఔషధాలకు ప్రాణం పోసేది ఫార్మసిస్టులు,ఔషధ నిపుణులు అన్నారు. రోగులకు వైద్యులకు అనుసంధానకర్తలు - తిరుగులేని వారధులు ఫార్మసిస్టులన్నారు.ప్రధాన అతిథిగా విచ్చేసిన బిట్స్ విద్యాసంస్థల ఎండీ బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ... అంతర్జాతీయ ఫార్మసిస్ట్ డే రోజున పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినోత్సవము కావడం సంతోషదాయకమన్నారు. కొత్త కొత్త వింత వైరస్ వ్యాధులు సోకినప్పుడు నూతన ఔషధాలు కనిపెట్టి వైద్యులకు - రోగులకు అందించడంలో ఫార్మసిస్టులు, ఔషధ వేత్తలు,ఔషధ




నిపుణులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. ప్రధాన అతిధిగా పాల్గొన్న పొదిలి పట్టణం మాజీ ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఇమాంస గారు ప్రసంగిస్తూ... విద్యార్థులు కృషి పట్టుదల లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్లు వెదకటం లాంటిదన్నారు. విద్యార్థులు ఫార్మసీ వృత్తి తో పాటు 10మందికి ఉపాధి కల్పించే వ్యవస్థాపకులు తయారు కావాలన్నారు. వీరిశెట్టి విద్యాసంస్థల కరస్పాండెంట్ మరియు బిట్స్ కాలేజ్ డైరెక్టర్ శ్రీ మద్దుల శ్రీనివాసులు, బి.ఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు ప్రసంగిస్తూ... విద్యార్థులకు ఫార్మసీ సబ్జెక్టుతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు కూడా ముఖ్యమన్నారు. ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ మెహ్రరాజ్, ఫార్మసీ విద్యార్థులు సుస్మిత, శివారెడ్డి తదితరులు ఔషధ శాస్త్ర ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ఫార్మసీ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులందరినీ అలరించాయి.

# చెకుముకి సైన్స్ పరీక్ష పత్రాల విడుదల

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 25)
మండలంలో రాష్ట్ర విద్యాశాఖ, జన విజ్ఞాన్ వేదిక ఆధ్వర్యంలో జిల్లా ఉన్నత పాఠశాలలో చెకు ముఖి పరీక్షలు నిర్వహించారు. ప్రశ్న పత్రాలను హెడ్మాస్టర్ బొప్పరాజు సుబ్బారావు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుటకు చెకుముకి సైన్స్ పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, నాగయ్య తదితర ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# చాకిచెర్ల గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న నిందితులు అరెస్టు

## ఎస్ఐ కె అంకమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)
మండలంలోని చాకిచెర్ల గ్రామము హైస్కూల్లో బుధవారం మోచర్ల గ్రామానికి చెందిన పచ్చిపాల వినోదు మరియు కావలి మండలం ముసునూరు గ్రామానికి చెందిన అడిపాల మనోజ్ నెల్లూరుకు చెందిన బుజ్జి అలియాస్ అబ్దుల్ అజీజ్ అనువారు అక్రమ మద్యం అమ్ముటకు ప్రయత్నం చేస్తుండగా ఉలవపాడు ఎస్ ఐ కె.అంకమ్మ వారిని అదుపులోనికి తీసుకొని వారి దగ్గర ఉన్నటువంటి సుమారు 93 బాటిల్ల మధ్యమును స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేయడం జరిగింది. అది గోవా నుంచి తెప్పించిన అక్రమ మద్యముగా గుర్తించినారు. గోవా నుంచి తీసుకొని వచ్చి ఇక్కడ లోకల్గా అమ్ముతున్న వినోదు, మనోజులను ఇచ్చినటువంటి నెల్లూరుకి చెందిన బుజ్జి అలియాస్ అబ్దుల్ అజీజ్ అనేటువంటి వ్యక్తిని అరెస్టు చేయవలసి ఉంది. పైన పేర్కొన్న ఈరోజు అరెస్టు చేసినటువంటి ఇద్దరు ముద్దాయిలను కోర్టులో హాజరుపరచగా జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు ముద్దాయిలకు వచ్చేనెల 7వ తారీకు వరకు రిమాండ్ విధించడం జరిగినది. ఈ తనిఖీల్లో ఎస్ఐ కె అంకమ్మతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్లు




(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 25)
కంభం పట్టణంలోని సినిమాహాలు సెంటర్ నందు పబ్లిక్ టాయిలెట్లు పనులు పూర్తిచేసి నెలలు గడుస్తున్నా పట్టించుకొనే వెళ్ళులేరు. నిత్యం ప్రయాణికులు అధిక సంఖ్యలో ఉండే చోట ప్రజలకు ఉపయోగపడే టాయిలెట్లు ఇంకా ఎందుకు ప్రారంభించడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఆడవాళ్లు, మూత్రవిసర్జనకి వెళ్లాలంటే ఎటుచూసినా ఇండ్లు, షాపులతో సినిమాహాలు సెంటర్ మొత్తం ఎటుచూసినా ఖాళీ ప్రదేశం కనిపించదు. దీంతో ఆడవాళ్ళకి, పిల్లలకు,వృద్దులకు చాలా కష్టంగా ఉందని ఇప్పటికైనా స్పందించి పబ్లిక్ టాయిలెట్లు తొందరగా ప్రారంభించాలని ప్రజలు, ప్రయాణికులు సంభంధిత అధికారులను కోరుతున్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ కె మాధవరావు





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 25)
సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హనుమంతుని పాడు ఎస్ఐ కే మాధవరావు అన్నారు.బుధవారం హాజీపురంలో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.

# కరోనా హౌస్ నుంచి కావ్ కేకలు

**పేదలు సొంత అవసరాలకు ఊళ్లోనే మట్టి తోలుకున్నా ఓర్చుకోలేకపోతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి**
**నిద్ర లేచినప్పటి నుంచి కాకిలా గోల చేయడం తప్ప**
**రెండో పని లేకుండాపోయింది**
**రూ.11 లక్షల టన్నుల మట్టిని అమ్ముకున్న దొంగ**
**సిగ్గు, శరం లేకుండా పేదల మీద పడి ఏడుస్తున్నాడు**
**వెంకటాచలం మండలం ఎగువమిట్టలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

ఎగువమిట్ట పర్యటనకు వెళుతూ మార్గమధ్యలో ఇస్కపాళెం కాలువ, సింగారెడ్డి డ్రైన్ దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు సోమిరెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షుడు కుంచె శ్రీనివాసులు యాదవ్, జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు. ఎగువమిట్టకు రాగానే మొదట గుర్తుకు వచ్చేది ముక్కు కోటేశ్వరరావే వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకాణికి క్యాష్ కలెక్షన్లు తప్ప ప్రజా సమస్యలు పట్టలేదు. సింగారెడ్డి డ్రెయిన్ చూస్తే పూడిక తీసి ఎన్నేళ్లయిందో ఇస్కపాళెం కాలువదీ అదే దుస్థితి. కాలువల్లో ఒక్క పార మట్టి తీయకుండా రూ.150 కోట్లు దోచుకోవడంతో ఇరిగేషన్ వ్యవస్థ రూపురేఖలు కోల్పోయింది. పూడికలతో నిండిపోయిన కాలువలకు మళ్లీ కొత్తరూపు తెస్తాం. వెంకటాచలంలో పేదలు తమ ఇళ్ల బేస్మెంట్లకు మట్టి తోలుకుంటుంటే కాకాణి కాకిలా గోల చేస్తున్నాడు. ఒక్క ట్రక్కు మట్టి కూడా దుర్వినియోగం కాకుండా అసలైన పేదలకు తోలుకుంటుంటే ఓర్వలేకపోతున్నాడు. స్మశానానికి మట్టి తోలుకోవాలంటే కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్మిషన్ తీసుకోవాలా. కనుపూరు చెరువు, సర్వేపల్లి రిజర్వాయర్ల నుంచి 11 లక్షల టన్నుల మట్టిని రైతుల పేరుతో లేఅవుట్లకు అమ్ముకున్న పెద్దమనిషి కాకాణి. నెల్లూరు



చుట్టుపక్కల లేఅవుట్లన్నింటిని కాకాణి అమ్మిన మట్టితోనే ఫిల్లింగ్ చేశారు. సూరాయపాళెం, విరువూరు ఇసుక రీచ్ ల నుంచి కాకాణి చేసిన దోపిడీకి హద్దే లేదు. సిగ్గశరం లేకుండా మట్టి, ఇసుక అమ్ముకుని ఈ రోజు పేదలు సొంత అవసరాలకు తోలుకుంటుంటే గావు కేకలు పెడుతున్నాడు. అధికారం పోయిన రోజు నుంచి కాకాణికి నిద్ర కరువైంది. నిద్రరావడానికి గొంతులో ఏమైనా వేసుకోవాలి



గానీ..పేదలపై పడి ఏడిస్తే ఎలా. రాత్రింబవళ్లు నిద్రమేలుకుని కేకలు పెట్టినా కాకాణి పీకేదేం లేదు. గోవర్ధన్ రెడ్డి మాదిరిగా ప్రజల సొత్తు దోచుకునే అలవాటు మాకు లేదు..చేతనైనంత పేదలకు సాయం చేయడమే తెలుసు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెస్తున్న మార్పులను వివరించిన సోమిరెడ్డి వివరించారు.

## తీరప్రాంత ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

**జూదం, కోడిపందాలు, గంజాయి చెలామణి**
**వంటి వాటిని అరికట్టడంలో సహకరించాలి**
**తీర ప్రాంత గ్రామాల ప్రజలకు ఎస్ఐ మహేంద్ర హితవు**





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 25)

నిత్యం నేరాలకు అవకాశం ఇచ్చే గంజాయి, మద్యం, జూదం, కోడిపందాలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు జోలికి పోకుండా శాంతి భద్రతల పరిరక్షణ సహకరించాలని సింగరాయకొండ తీర ప్రాంత ప్రజలకు ఎస్సై మహేంద్ర హితవు చెప్పారు. బుధవారం ఆయన సింగరాయకొండ మండలం తీర ప్రాంత గ్రామాలు పోతయ్యగారి పట్టపుపాలెం, చెల్లెమ్మ పాలెం గ్రామాలలో ఆయన తమ సిబ్బంది తో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను సమావేశ పరిచి చట్టం పై అవగాహన కల్పించారు. తీర ప్రాంతంలో ప్రజలు గంజాయి చెలామణి, జూదం కోడిపందాలు, పేకాట వంటి వాటిని ప్రోత్సహించడంగాని వాటిలో స్వయంగా పాల్గొనడం గాని నేరం అవుతుందన్నారు.

## దామచర్ల సత్యకి అభినందనలు తెలిపిన సింగరాయకొండ పదో వార్డు సభ్యుడు ఓలేటి రవిశంకర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 25)

రాష్ట్ర పోర్టులు హార్బర్స్ నిర్వహణ కమిటీ, మారిటైం చైర్మన్ గా నియమించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ మేజర్ పంచాయతీ 10వ వార్డు సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఓలేటి రవిశంకర్ రెడ్డి ప్రత్యేకంగా ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగాఓలేటి రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి దామచర్ల కుటుంబం ఒకే పార్టీ ఒకే మాట మీద నిలబడి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాజకీయంలో ఆటుపోటులు లాగా ఎదుర్కోడ్డి తెలుగుదేశం పార్టీ దినదిన అభివృద్ధికి ఎంతో పాటుపడిన దామచర్ల కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎట్టకేలకు దామచర్ల సత్య కి రాష్ట్ర చైర్మన్ పదవి కేటాయించడం ఎంతో శుభసూచకమని ఓలేటి రవి శంకర్ రెడ్డి ప్రత్యేకంగా దామచర్ల సత్యపై కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ పదవి రావడం సత్యకి మరో మెట్టు పైకి ఎదిగినట్టేనని రవి శంకర్ రెడ్డి అన్నారు. అంతేగాక అన్ని వర్గాల ప్రజలకు దామచర్ల కుటుంబం గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు కృషి చేసిన ఘనత దామచర్ల కుటుంబానికి దక్కిందని ఓలేటి రవిశంకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో రాష్ట్ర చైర్మన్ పదవి దక్కించుకోవడం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని దామచర్ల సత్య పట్ల సింగరాయకొండ పదో వార్డు సభ్యుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఓలేటి రవి శంకర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఎంపీ మాగుంటను పరామర్శించిన హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

నెల్లూరు లోని మాగుంట స్వగృహం లో కీ.శే. మాగుంట పార్వతమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, పరామర్శించారు.

## ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ

**భౌతికకాయానికి నివాళులర్పించిన సర్వేపల్లి రిపోర్టర్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

పార్వతీ దేవి ఎలా ఉంటారో తెలియదూ కానీ మాగుంట సుబ్బరామిరెడ్డి, పార్వతక్క దంపతులను పార్వతీపరమేశ్వరులుగానే చూశాం. పార్వతక్కను ఎప్పుడు పలకరించినా అక్కను మరిచిపోయావా అని అడిగేవారు..అప్పుడప్పుడూ కనిపించమంటూ ఆప్యాయంగా చెప్పేవారు. ఆమెను ఎప్పుడూ నాకు పెద్దక్కలా భావించే వాడిని. మాగుంట రాఘవరెడ్డి దగ్గర నుంచి ఇప్పటి వరకు ఆ కుటుంబం వ్యాపారాల్లో ఉంటూనే సేవా కార్యక్రమాలతో తరిస్తున్నారు. మాగుంట సుబ్బరామిరెడ్డి ఎంపీగా, పార్వతక్క ఎమ్మెల్యే, ఎంపీగా ప్రజలకు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయి..వారిబాటలోనే ప్రస్తుతం శ్రీనివాసులు రెడ్డి నడుస్తున్నారు. పార్వతక్క దివికేగినా ఆమె ఆశీస్సులు మాగుంట కుటుంబంతో పాటు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షిస్తున్నా. మాగుంట పార్వతక్క ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.



## మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 25)

స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. మాగుంట పార్వతమ్మ పార్లమెంట్ సభ్యురాలిగా, శాసనసభ్యులుగా ప్రజలకు అనేక సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## నూర్ భాషా సంఘీయుల అభ్యున్నతికి టిడిపి కట్టుబడి ఉంది



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 25)

నూర్ భాషా సంఘీయుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం నూర్ భాషా సంఘీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించడంతో నూర్ భాషా సంఘీలు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా నూర్ భాషా సంఘీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన హామీలలో భాగంగా నూర్ భాషా సంఘీయుల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు అడుగులు వేసిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. వంద రోజులు పూర్తి చేసుకున్న ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రజల ద్వారా మంచి ప్రభుత్వంగా మన్ననలు పొందుతూ ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే తమ ప్రభుత్వం ప్రణాళిక బాద్దంగా అడుగులు ముందుకు వేస్తూ ఉందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టపరంగా చర్యలు

**ఎస్ఐ మహేంద్ర హెచ్చరిక**




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 25)

ప్రజలకు అసౌకర్యం కలుగచేస్తూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని సింగరాయకొండ ఎస్సై మహేంద్ర హెచ్చరించారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వాటిని పోలీస్ స్టేషన్ కి తరలించి బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం నుంచి పలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న మందు బాబులను అదుపులోకి తీసుకున్నారు. మద్యం ప్రియులు వారు ఎక్కడయినా బహిరంగంగా సేవించవద్దని వారించినా పెడచెవిన పెట్టి బహిరంగంగా మద్యం సేవించడం నేరంగా పరిగణిస్తూ కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని కేసు నమోదు చేసి ఫైన్‌తో హెచ్చరిక ఇచ్చామని ఆయన హెచ్చరించారు.

## కంభం నూతన సిఐ కె మల్లికార్జునరావును కలిసిన కంభం మండల టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 25)

కంభం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కంభం నూతన సి ఐ. మల్లికార్జున రావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆంజనేయులు, ఒంగోలు టిడిపి ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సయ్యద్. అనీస్ అహ్మద్ ( అన్ను ), ముస్లిం మైనారిటీనియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి కరీముల్లా ( రాయల్), సయ్యద్. రఫీ (ఎన్నారై)పాల్గొన్నారు.